వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 166 విశాఖపట్నం, 13 ఏప్రియల్ 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఓబీసీ నేస్తం విడుదల



రాష్ట్రవ్యాప్తంగా రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాలకు చెందిన 4,39,068 మంది పేద అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ ఈబీసీ నేస్తం కింద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.658.60 కోట్ల ఆర్థిక సాయాన్ని విడుదల చేశారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగే బహిరంగ సభలో ఆయన బటన్‌నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు.

**సీఎం జగన్ ప్రసంగం:**

ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అక్కచెల్లెమ్మలను అన్ని విధాల ఆదుకుంటున్నాం. చిరునవ్వుతో కుటుంబాన్ని నడిపిస్తున్న గొప్ప వ్యక్తులు మహిళలు. అక్కచెల్లెమ్మలకు సెల్యూట్ చేస్తున్నా. అక్కచెల్లెమ్మలకు భరోసా ఇచ్చే కార్యక్రమం. అక్కచెల్లెమ్మలకు మంచి చేయాలనే తాపత్రయంతో అడుగులు ముందుకు వేస్తున్నాం. ఓసీ వర్గాలోని అక్కచెల్లెమ్మలకు మంచి చేయాలన్నదే లక్ష్యం.

పేదరికానికి కులం, మతం ఉండదు. మాది మహిళ పక్షపాతి ప్రభుత్వం. దేశంలో ఈబీసీ నేస్తం లాంటి పథకం ఎక్కడా లేదు. రెండేళ్లలో రూ.1,258 కోట్లు ఈబీసీ నేస్తం ద్వారా మహిళల ఖాతాల్లో జమ. ఈబీసీ నేస్తం లాంటి పథకాలు మేనిఫెస్టోలో లేకపోయినా అమలు చేస్తున్నాం. 46 నెలల్లో 2.07 లక్షల కోట్లు డీబీటీ ద్వారా లబ్ధిదారులకు అందించాం. మహిళల సాధికారిత కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టాం. మహిళలకు 30 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం. ఒక్కో ఇంటి విలువ సుమారు రూ.10 లక్షలు.

ఈబీసీ నేస్తం, కాపు నేస్తం ఎన్నికల ముందు చెప్పిన పథకాలు కావు. ప్రతీ మహిళను సమయానికి ఆదుకుంటున్నాం. అక్కచెల్లెమ్మలను ఆదుకునేందుకు దిశ యాప్. ఏ ఆపద వచ్చినా నిమిషాల్లో పోలీసులు ఉంటారు. ఇలాంటి యాప్ దేశంలో ఎక్కడైనా ఉందా?. మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌పై చట్టం చేశాం. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి.

గత ప్రభుత్వంలో ఇలాంటి సంక్షేమ పథకాలు ఉన్నాయా? గతంలో డీపీటీ పథకం ఉండేది. గతంలో దోచుకో, పంచుకో, తినుకో. మా ప్రభుత్వం డీబీటీ ద్వారా డబ్బులు జమ చేసింది. చంద్రబాబు హయాంలో ఇన్ని పథకాలున్నాయా?.

(మిగతా 2లో)

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం : అమర్నాథ్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. జీవీఎంసీ 7వ జోన్ అనకాపల్లి పరిధి 84వ వార్డ్ లోని కోట్ని వీధిలో నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్, జీవీఎంసీ సంయుక్తంగా రూ. 110 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం మంత్రి అమర్నాథ్, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రారంభించారు.

ఈ సందర్భంగా 84వ వార్డు పార్టీ ఇంచార్జి కొరుకొండ రాఘవ నేతృత్వంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి వార్డులో వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభిస్తున్నారని అన్నారు. సుమారు 6, 7 నెలల కిందట ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, శరవేగంగా నిర్మాణ పనులు పూర్తి చేసి ఈరోజు శంకుస్థాపన చేయటం ఆనందకరంగా ఉందని అన్నారు. ఈ ఆరోగ్య కేంద్రం సుమారు 20,000 మందికి

(మిగతా 2లో)

## విశాఖ-వారణాసి నడుమ గంగా పుష్కరాల ప్రత్యేక రైళ్లు

### ఎంపీ జీవీఎల్‌కు పలువురి అభినందనలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రత్యేక రైళ్ల కోసం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఎంపీ జీవీఎల్ ధన్యవాదాలు

ఎంపీ జీవీఎల్ నరసింహారావు ప్రత్యేక కృషి, జోక్యంతో రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ విశాఖపట్నం-వారణాసి మధ్య ప్రత్యేక రైళ్లను గంగా పుష్కరాల సందర్భంగా, వేసవి కాలంలో నడపనున్నట్లు రైల్వే బోర్డు ఈరోజు ప్రకటించింది.

కాశీ తెలుగు సమితి గంగా పుష్కరాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడిగా ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఎన్నికై రెండు తెలుగు రాష్ట్రాల నుండి యాత్రికులకు తగిన ఏర్పాట్లను, సౌకర్యాలను కల్పించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం, వారణాసి జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేస్తున్న విషయం ఇక్కడ గమనించాలి.

విశాఖపట్నం నుంచి వారణాసికి గంగా పుష్కరాల కోసం ప్రత్యేక రైళ్లు ఏప్రిల్ 19, ఏప్రిల్ 26వ తేదీల్లో బయలుదేరి ఏప్రిల్ 20, 27వ తేదీల్లో తిరిగి వెళ్తాయి.లి వేసవి కాలంలో రద్దీ కారణంగా విశాఖపట్నం నుండి వారణాసి మరియు రిటర్న్ ప్రత్యేక రైళ్లు కూడా మేలో 5 రోజులు మరియు జూన్‌లో నాలుగు రోజులు నడుస్తాయి. ఈ విధంగా విశాఖపట్నం నుంచి వారణాసికి 11 జతల ప్రత్యేక రైళ్లు నడపబడి తిరుగు ప్రయాణం కానున్నాయి.

వాల్తేరు డివిజన్ ప్రత్యేక రైళ్ల కోసం కొన్ని రోజుల క్రితం ప్రతిపాదించినప్పటికీ, ఎంపీ జీవీఎల్ నరసింహారావు జోక్యం చేసుకుని విశాఖపట్నం నుండి వారణాసికి తక్షణమే ప్రత్యేక రైళ్లు కావాలని ఆయన పట్టుదలతో ప్రకటించడంతో వెంటనే ఈ ప్రత్యేక రైళ్లను మంజూరు చేశారు.

గంగా పుష్కరాలకు, వేసవి సెలవులకు వెళ్లే యాత్రికుల కోసం సకాలంలో విశాఖపట్నం నుంచి వారణాసికి ప్రత్యేక రైళ్ల మంజూరుకు తన జోక్యం, కృషి దోహదపడ్డాయని సంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహారావు విశాఖపట్నంలోని ప్రజలు, వ్యాపారుల సమస్యల పరిష్కారానికి, ఆంధ్రప్రదేశ్

(మిగతా 2లో)

## ఏడేళ్లలో మూడురెట్లు పెరుగనున్న భారత ఎగుమతులు : గోయల్



**విజయవాడ, (పీఐబీ):** ఫ్రాన్స్ లోని పారిస్ లో నిన్న జరిగిన భారత్-ఫ్రాన్స్ వాణిజ్య సదస్సు, సీఈవో ల రౌండ్ టేబుల్ సమావేశంలో కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజాపంపిణీ, జౌళి శాఖ మంత్రి పీయూష్ గోయల్ పాల్గొన్నారు. సమావేశంలో ప్రసంగించిన గోయల్ అభివృద్ధి సాధించడానికి భారతదేశంలో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఉత్పత్తులు, సేవల ఎగుమతులు 50% పైగా వృద్ధి నమోదు చేస్తున్నాయని తెలిపిన శ్రీ గోయల్ వృద్ధి రేటును కొనసాగించాలని నిర్ణయించామని తెలిపారు. 2030 నాటికి భారతదేశం నుంచి వస్తువులు, సేవల ఎగుమతులు మూడు రెట్లు పెరిగి వి 765 నుంచి వి2 ట్రిలియన్లకు చేరుకుంటాయని ఆశిస్తున్నామని గోయల్ వివరించారు.

భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), మూవ్మెంట్ ఆఫ్ ది ఎంటర్ప్రైజెస్ ఆఫ్ ఫ్రాన్స్, ఇండో ఫ్రెంచ్ ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సహకారంతో ఫ్రాన్స్ లో భారత రాయబార కార్యాలయం సమావేశాలను నిర్వహించింది.

భారతదేశం-ఫ్రాన్స్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం మరింత అభివృద్ధి సాదిస్తాయన్న ధీమాను ఫ్రాన్స్ విదేశీ వాణిజ్యం, ఆర్థిక వ్యవహారాలు, విదేశాల్లో నివసిస్తున్న ఫ్రెంచ్ పౌరుల సంక్షేమ శాఖ మంత్రి ఒలివర్ బెక్ట్ వ్యక్తం చేశారు.' ప్రపంచంలో అత్యధిక మంది ప్రజలు భారతదేశంలో నివసిస్తున్నారు. భారతదేశంలో ఉత్పత్తి రంగం అభివృద్ధి సాధించడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. భారతదేశంలో ఇప్పటికే అనేక ఫ్రెంచ్ సంస్థలు పనిచేస్తున్నాయి. రెండు దేశాల మధ్య అవగాహన కుదిరితే మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తాయి' అని ఒలివర్ బెక్ట్ అన్నారు.

ఫ్రాన్స్ దేశంతో సంబంధాలకు భారతదేశం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని సీఐఐ ఉపాధ్యక్షుడు, ఐటీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రో సంజీవ్ పూరి అన్నారు. సీఐఐ కి చెందిన పెద్ద బృందం ఫ్రాన్స్ సమావేశాలకు హాజరవడం రెండు దేశాల మధ్య ఉన్న పటిష్ట సంబంధాలకు నిదర్శనం అన్నారు.

ఆవిష్కరణలు, సమగ్ర ఆర్థిక అభివృద్ధి, పర్యావరణం, సామాజిక, పరిపాలన రంగాలు, ఆఫ్రికా పట్ల ప్రపంచ సహకారం సాధన కోసం భారతదేశం, ఫ్రాన్స్ కలిసి పని చేస్తున్నాయని సీఐఐ డీజీ శ్రీ చంద్రజిత్ బెనర్జీ అన్నారు.

' హరిత భవిష్యత్తు నిర్మాణం' ,' క్లిష్ట సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి' ,'రక్షణ సహకారం', 'ఆత్మ నిర్భర్ సాధన ద్వారా పరస్పర అభివృద్ధి సాధించడం' ' భారత్-ఫ్రాన్స్ కలయిక ద్వారా యూరప్, ఇండో పసిఫిక్ ప్రాంతం అభివృద్ధి' అనే అంశాలపై సదస్సులు నిర్వహించారు.

**హరిత భవిష్యత్తు నిర్మాణం:** హరిత అభివృద్ధి సాధించే అంశానికి భారతదేశం, ఫ్రాన్స్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. పర్యావరణ లక్ష్య సాధన కోసం రెండు దేశాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. హరిత భవిష్యత్తు సాధన కోసం జరుగుతున్న ప్రయత్నాలు అపారమైన మార్కెట్ అవకాశాలను అందిస్తాయి. లక్ష్యాలను

(మిగతా 2లో)

## ఏయూలో ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీ ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులకు ఉపయుక్తంగా డ్రోన్ టెక్నాలజీపై ప్రత్యేక శిక్షణ అందించే ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీని ప్రారంభిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఏయూ హెలీపాడ్ గ్రౌండ్‌ను ఆనుకుని నూతనంగా ఏర్పాటు చేసిన ఐసిడిటి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రోసిస్ టెక్నాలజీస్ భాగస్వామ్యంతో విశ్వవిద్యాలయం ప్రాంగణంలో తొలిసారిగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. డ్రోన్ సాంకేతికతపై శిక్షణ, నిర్వహణ, తయారీ అంశాలపై పరిశోధనలు చేసే కేంద్రంగా దీనిని తీర్చిదిద్దుతున్నామన్నారు. ఏయూలో ఏ కోర్సు చదివే విద్యార్థులయినా ఇక్కడ అందించే కోర్సులలో చేరి తమ నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు నన్నారు. ఏయూతో పాటు విశాఖలోని ఏ కళాశాల విద్యార్థి అయినా ఇక్కడకు వచ్చి శిక్షణ పొందవచ్చునన్నారు. విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడానికి హెలీపాడ్ మైదానాన్ని వినియోగిస్తామన్నారు. డ్రోన్ తయారీకి అవసరమైన డిజైన్, రీసెర్చ్, అప్‌స్కిల్లింగ్ సెంటర్‌గా ఇది సేవలు అందిస్తుందన్నారు. డ్రోన్ టెక్నాలజీ సెంటర్‌లో డ్రోన్ వినియోగం, డ్రోన్ టెక్నాలజీపై భవిష్యత్ పరిశోధనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో తొలిసారిగా ఏయూ ఈ డ్రోన్ టెక్నాలజీ కేంద్రాన్ని

(మిగతా 2లో)

## విశాఖ నూతన సీపీగా త్రివిక్రమ వర్మ బాధ్యతల స్వీకారం



వర్మను స్వాగతిస్తున్న శ్రీకాంత్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగర నూతన పోలీస్ కమీషనర్ గా సీఎం త్రివిక్రమ్ వర్మ బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ విశాఖ నగరం ప్రశాంతమైన నగరంగా రూపు దిద్దుకుందని గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవంతో పరిసర ప్రాంతాలన్నీ అవగాహన ఉన్నాయని గంజాయి, మాదక ద్రవ్యాలు శాంతి భద్రతలు కాపాడడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఫ్రెండ్లీ పోలీస్ గా విధులు నిర్వహించి సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి ట్రాఫిక్, క్రైమ్ నిర్మూలనకు చర్యలు చేపడతామని అన్నారు . ఎప్పటిలాగే ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన కేసులును త్వరితగతిన ప్రజలుకు న్యాయం చేసేవిధంగా చర్యలు చేపడుతామని తెలిపారు.

విశాఖ పోలీసు కమిషనర్

(మిగతా 2లో)

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**POLICE DEPARTMENT**

నోటీసు ప్రజా ప్రయోజనాల ధృవీకరణ కోసం

శ్రీ దినకర్ త్యాగరాజ్ హిమన్ s/o రత్నాకర్ త్యాగరాజ్. ఇంటి అడ్రస్ డోర్ నెంబర్. 7-237, ఫ్లాట్ నెం.39, KCP కాలనీ, కానూరు, పెనమలూరు మండలం, సిద్ధార్థ ఇంటి కళాశాల సమీపంలో, విజయవాడ-7. డైరెక్టర్, HRR కన్స్ట్రక్షన్స్, ప్రైవేట్ లిమిటెడ్, ఆఫీస్ అడ్రస్ డోర్ నెంబర్ 59A-21-3/3, వార్డ్ నెం.9. RR గార్డెన్స్, హై స్కూల్ రోడ్, స్వర్, గురునానక్ కాలనీ, విజయవాడ. మొబైల్ నెంబర్. 9848110881. వారు ట్రికూన్ హోటల్ ఎదురుగా యున్న సర్వే నెం.75/3 లో 3 సెల్లార్లు మరియు 25 అంతస్తుల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ భవనాన్ని నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారు. సదరు స్థలం గట్టి రాళ్లతో నిండి యున్నందున బ్లాస్టింగ్ పర్మిషన్ కొరకు అభ్యర్థించినందున బ్లాస్టింగ్ పర్మిషన్ మంజూరు చేసే క్రమంలో భాగంగా, సమీప ప్రాంతంలో నివాసితులు గాని ఇందుకు సంబంధించి మరి ఎవ్వరికైనా గాని అభ్యంతరాలు ఉన్నచో ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి అనగా **07.04.2023** నుండి ఒక నెల వ్యవధిలోపు అనగా **09.05.2023** ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో ఈ క్రింది ఆఫీస్ కు సంప్రదించగలరని తెలియచేయడమైనది.

**ఆఫీస్ అడ్రస్:**
**ఆఫీస్ అఫ్ ది అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ఈస్ట్ డివిజన్, 2 టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన, ప్రేమ సమాజం దగ్గర, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-2**

**Ch. Vivekanandha**
Asst. commissioner of Police,
Disa Police Station
I/C East Sub-Division,
Visakhapatnam City.
Cell-9440796005
Dt.07-04.2023

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# రమణమ్మకు వరల్డ్ బుక్ అవార్డు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నానికి చెందిన ప్రముఖ రచయిత్రి, కవయిత్రి బాలబాట పిల్లల మాసపత్రిక సంపాదకురాలు కొల్లూరు స్వరాజ్యం వెంకట రమణమ్మ తిరుపతిలో నిర్వహించిన ప్రపంచ తెలుగు బ్రహోత్సవాలలో శ్రీశ్రీ కళావేదిక మరియు ఇంద్రధారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన వరల్డ్ బుక్ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా సత్కారగ్రహీత స్వరాజ్యం రమణమ్మను పలువురు రచయితలు, సాహితీవేత్తలు తదితరులు అభినందించారు.

# కోస్ట్‌గార్డ్‌లో కాలుష్య విపత్తు స్పందన మాక్ డ్రిల్

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** భారతీయ తీరప్రాంత రక్షణ దళం తూర్పు రీజియన్ ఆధ్వర్యంలో కాకినాడ సముద్రపు ఒడ్డు నుంచి 20 కి.మీ. దూరంలో నిర్వహించిన రీజనల్ పొల్యూషన్ రెస్పాన్స్ ఎక్సర్‌సైజ్ (ఆర్‌పీరెక్స్-2023) విజయవంతమైనట్లు కాకినాడ ఇండియన్ కోస్ట్‌గార్డ్ స్టేషన్ కమాండింగ్ ఆఫీసర్ కమాండెంట్ జీవీ మాధవ్ తెలిపారు. బుధవారం ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఆధ్వర్యంలో సముద్రంలో కాలుష్య విపత్తు స్పందనపై మాక్ డ్రిల్ జరిగింది. ఒకవేళ ప్రమాదం కారణంగా ఆయిల్ ట్యాంకర్ నుంచి చమురు సముద్రంలోకి ఒలికిపోతే దాన్ని ప్రత్యేక సాంకేతికతతో తొలగించి, సురక్షితంగా ఒడ్డుకు చేర్చే విధానాన్ని మాక్‌డ్రిల్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా కోస్ట్‌గార్డ్ మానవ వనరులు చూపిన ధైర్యసాహసాలు, శక్తిసామర్థ్యాలకు ఈ మాక్ డ్రిల్ ప్రతిబింబంగా నిలిచింది. అనంతరం కమాండెంట్ జీవీ మాధవ్ మీడియాతో మాట్లాడుతూ చమురు తెట్టును సముద్రపు జలాల నుంచి



తొలగించడంలో కోస్ట్‌గార్డ్ యూనిట్లు, చమురు సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇతర భాగస్వామ్య సంస్థల శక్తిసామర్థ్యాలను పరీక్షించేందుకు ఈ ఎక్సర్‌సైజ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ నౌకతో సహా ఆరు ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకలు, ఐసీజీ డోర్నియర్ విమానం, హెలికాప్టర్ కూడా పాల్గొన్నట్లు వెల్లడించారు. అదే విధంగా పెద్దఎత్తున చమురు వెలికితీత, ఉత్పత్తి కార్యకలాపాలకు నెలవుగా ఉన్నందున ఈ ఎక్సర్‌సైజ్‌కు కాకినాడ తీరాన్ని వేదికగా ఎంచుకున్నట్లు తెలిపారు. కాకినాడ జిల్లా పాలనా యంత్రాంగం, కాలుష్య నియంత్రణ మండలి, మత్స్య శాఖ, విపత్తు నిర్వహణ శాఖ, మెరైన్ పోలీస్, పోర్టు తదితర విభాగాలు ఈ ఎక్సర్‌సైజ్‌లో భాగస్వాములైనట్లు వెల్లడించారు. ఇందుకు కోస్ట్‌గార్డ్ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఓఎన్‌జీసీ, వేదాంత, కేఎస్‌పీఎల్, రిలయన్స్‌లకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కమాండెంట్ జీవీ మాధవ్ వెల్లడించారు. కార్యక్రమంలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ అధికారులు డీఐజీ పోక్రియాల్, కమాండెంట్ టీఆర్‌కేరావు, కమాండెంట్ విజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## పంచాంగం

గురువారం 13-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
చైత్ర మాసం

తిథి : బ. అష్టమి రా. 12.22
నక్షత్రం : పూర్వాషాఢ ఉ. 09.50
వర్జ్యం : సా. 05.16 ల 06.46

# ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి కి అపుస్మా అభినందనలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** అపుస్మా (ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) రాష్ట్రఅధ్యక్షులు ఎం.వి. రామచంద్రారెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీగా అమరావతిలో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అయనను అయ్యన్న విద్యాసంస్థల తరపున "అపుస్మా" రాష్ట్ర చీఫ్ కో-ఆర్డినేటర్ (ఐటీ విభాగం) డాక్టరు ఖాశీం అభిందించారు. జ్ఞాపికను అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎక్జామినేషన్స్ డైరెక్టర్ దేవానందరెడ్డి, "అపుస్మా" రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె. తులసివిష్ణుప్రసాద్, రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎం.బి.ఎస్.శర్మ, రాష్ట్ర కోశాధికారి ఎం.వి.రావు, జోన్-1 రీజనల్ ప్రెసిడెంట్ టి.మధు, విశాఖపట్నం జిల్లా కార్యదర్శి ఎం.వి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 40 పరిశ్రమల్లో పూర్తైన తనిఖీలు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లాలో 40 పరిశ్రమల్లో తనిఖీలు పూర్తిచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా వెల్లడించారు. బుధవారం సాయంత్రం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా.. పరిశ్రమలు, ఎపీఐఐసీ, గ్రౌండ్ వాటర్, రవాణా, అగ్నిమాపక, పంచాయతీ, కార్మిక, ఫ్యాక్టరీస్, ట్రాన్స్‌కో, పొల్యూషన్, రవాణా తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత గత సమావేశంలో తీర్మానించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలపై కమిటీ చర్చించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పటిష్టంగా అమలయ్యే విధంగా అధికారులు ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలను నివారించేందుకు ప్రతి సంవత్సరం హానికర కేటగిరీ, రెడ్ కేటగిరీ పరిశ్రమలలో జిల్లాస్థాయి ప్రత్యేక బృందంతో విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టి నిబంధనలు అమలయ్యేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 57 పరిశ్రమలకు గాను 40 పరిశ్రమల్లో తనిఖీలు పూర్తయ్యాయయని.. వీటిలో పూర్తిస్థాయిలో భద్రతా ప్రమాణాలు అమలుచేసేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మిగిలిన 17 పరిశ్రమల్లో త్వరితగతిన భద్రతా తనిఖీలు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**రూ. 5.94 కోట్ల ప్రోత్సాహకాలు:**

జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు ఏక గవాక్ష విధానంలో వచ్చిన 85 దరఖాస్తులలో 67 దరఖాస్తులను కమిటీ ఆమోదించడం జరిగిందని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఇందులో 16 దరఖాస్తులు వివిధ దశల్లో ఉండగా 2 దరఖాస్తులను తిరస్కరించినట్లు కలెక్టరు తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమలకు సంబంధించి 62 యూనిట్లకు వివిధ ప్రోత్సాహకాల క్రింద రూ. 5.94 కోట్లు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇందులో జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు 29 యూనిట్లకు రూ. 3.81 కోట్ల మంజూరయ్యాయన్నారు. జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా (ఎస్ఎల్ఏ) పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## ఓబీసీ నేస్తం విడుదల

ముసలాయన పాలనలో ఒక్క రూపాయి అయినా మీ ఖాతాల్లో జమ అయ్యిందా?.

ముసలాయన పాలనలో ఎవరు పంచుకున్నారు? ఎవరు దోచుకున్నారు,ఎవరు తిన్నారు ఆలోచన చేయండి. టిడ్కో ఇళ్లపై సెల్ఫీ ఛాలెంజ్ అంటా?. సెల్ఫీ ఛాలెంజ్ అంటే నాలుగు ఫేక్ ఫోటోలు కాదు బాబు.. సెల్ఫీ ఛాలెంజ్ అంటే ప్రతీ ఇంటికి వెళ్లి ఏం చేశారో చెప్పండి. ప్రజలు మంచి చేశారు అని చెబితే అప్పుడు సెల్ఫీ తీసుకోవాలి.. దాన్ని గొప్ప సెల్ఫీ అంటారు.

సీఎం జగన్ పాలనలో మహిళలంతా పండగ చేసుకుంటున్నారని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. సీఎం జగన్ ఎల్లప్పుడూ రాష్ట్రాభివృద్ధి కోసమే ఆలోచిస్తారన్నారు.

ఈబీసీ నేస్తం ద్వారా ఓసీ వర్గాల్లోని పేదలకు సీఎం అండగా ఉంటున్నారని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అన్నారు. 40 ఏళ్ల కల పొదిలి పెద్దచెరువుకు రూ.50 కోట్లు సీఎం కేటాయించారు. 14 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న తాగునీటి సరఫరా రెండో ఫేజ్ అభివృద్ధి పనులకు సీఎం నిధులు సమకూర్చారని ఎమ్మెల్యే అన్నారు. వైఎస్సార్ మొదలుపెట్టిన వెలికొండ ప్రాజెక్ట్‌ను సీఎం జగన్ పూర్తిచేస్తారని నాగార్జునరెడ్డి పేర్కొన్నారు.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన సీఎం జగన్

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు:** ఎస్‌వీకేపీ డిగ్రీ కాలేజ్ మైదానంలో బహిరంగ సభా వేదిక వద్దకు చేరుకున్న సీఎం జగన్.. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కాసేపట్లో బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ఆ తర్వాత ఈబీసీ నేస్తం లబ్ధిదారులకు నగదు జమ చేయనున్నారు.

**మార్కాపురం చేరుకున్న సీఎం జగన్:** ?ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్కాపురం చేరుకున్నారు. కాసేపట్లో వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం కింద నిధులు విడుదల చేయనున్నారు. మొత్తం 4,39,068 మంది అగ్రవర్ణ పేదలకు రూ.658.60 కోట్లు అందించనున్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు ప్రకాశం జిల్లా మార్కాపురంలో పర్యటించనున్నారు. అక్కడ వైఎస్సార్ ఈబీసీ నేస్తం లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమచేయనున్నారు. ఉ.9 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయల్దేరి 9.55 గంటలకు మార్కాపురం చేరుకుంటారు.

10.15 గంటల నుంచి మ.12.05 వరకు ఎస్‌వీకేపీ డిగ్రీ కాలేజ్ మైదానంలో బహిరంగ సభా వేదిక వద్ద వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత ఈబీసీ నేస్తం లబ్ధిదారులకు నగదు జమచేస్తారు. కార్యక్రమం అనంతరం మ.12.40కు అక్కడి నుంచి తాడేపల్లికి బయల్దేరుతారు.

రాష్ట్రవ్యాప్తంగా రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాలకు చెందిన 4,39,068 మంది పేద అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ ఈబీసీ నేస్తం కింద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం రూ.658.60 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేయననున్నారు.

ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగే బహిరంగ సభలో ఆయన బటన్‌నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమచేయనున్నారు. ఇప్పటికే మేనిఫెస్టోలో చెప్పిన 98.44 శాతం హామీలు నెరవేర్చడంతో పాటు, మేనిఫెస్టోలో చెప్పకపోయినా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు మంచి జరగాలని, వారి కుటుంబాలు బాగుండాలని, వారికి తోడుగా ఉండాలని వైఎస్ జగన్ ప్రభుత్వం అందిస్తున్న కానుకే వైఎస్సార్ ఈబీసీ నేస్తం.

**మూడేళ్లలో మొత్తం రూ.45వేలు..** వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 45 నుండి 60 ఏళ్లలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ వర్గాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలకు (ఈబీసీ) ఏటా రూ.15,000 చొప్పున మూడేళ్లలో మొత్తం రూ.45,000 ఆర్థిక సాయంచేస్తూ వారు సొంత వ్యాపారాలు చేసుకుని వారి కాళ్ల మీద వారు నిలబడేటట్లు వైఎస్ జగన్ ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోంది.

ఇక నేడు అందిస్తున్న రూ.658.60 కోట్లతో కలిపి జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా అందించిన మొత్తం సాయం రూ.1,257.04 కోట్లు. ఒక్కో అక్కచెల్లెమ్మకు ఇప్పటివరకు అందించిన సాయం రూ.30,000. అలాగే, వివిధ పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలకు గత 46 నెలల్లో వైఎస్ జగన్ ప్రభుత్వం అందించిన లబ్ధి రూ.2,25,991.94 కోట్లు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం : అమర్నాథ్

అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు. ఏడు సచివాలయాలు పరిధిలోని ప్రజలు ఈ ఆరోగ్య కేంద్రాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇందులో 66 వైద్య పరీక్షలు, నూట ఒక్క రకాల మందులు అందుబాటులో ఉన్నాయని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. అలాగే గైనకాలజిస్ట్, ఫిజిషియన్, ఈ ఎన్ టి కు సంబంధించిన ప్రత్యేక డాక్టర్లను నియమించామని వీరు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఇదిలా ఉండగా నాయి బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాలు నిర్మించాలని కోరుకొండ రాఘవ మంత్రిని అభ్యర్థించారు. దీనిపై ఆయన స్పందిస్తూ, సుమారు పది లక్షల రూపాయలతో ఈ భవనాన్ని నిర్మించిన తర్వాతే తాను ఎన్నికలలో ఓట్ల అడగడానికి వస్తానని ఒకవేళ ఈ భవనాన్ని నిర్మించకపోతే ఓట్లు అడగడానికి రానని మంత్రి చెప్పారు. అలాగే ఈ ప్రాంతంలో అమ్మవారి ఆలయ పునరుద్ధరణకు సంబంధించి దేవాదాయ ధర్మాదాయ శాఖతో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి అమర్నాథ్ హామీ ఇచ్చారు

అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ గతంలో ఎక్కడో ఉన్న పెద్ద ఆసుపత్రికి వెళ్లి పేదలు వైద్య పరీక్షలు చేయించుకునే వారిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని పరీక్షలు ఇంటి వద్ద ఫ్యామిలీ వైద్యుల సహకారంతో చేస్తున్నారని చెప్పారు. సామాన్య ప్రజలు చిన్నచిన్న రోగాలకు వెళ్లి వెలకి వేలు ఖర్చు పెడుతున్నారని, ఇకపై వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో అన్ని పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు.

**స్వీపింగ్ మిషన్ కేటాయింపు ప్రారంభం:** అనకాపల్లి జోన్ కు 15వ ఆర్థిక సంఘం నిధులతో 95 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన స్వీపింగ్ మిషన్ ను మంత్రి అమర్నాథ్, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి జోన్ పరిధిలోని ప్రధాన రహదారిలో రోడ్లను పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ పెద్ద స్వీపింగ్ మిషన్ కేటాయించడంతో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నగర సుందరీకరణలో భాగంగా అనకాపల్లి జోన్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పారిశుద్ధ్యం మొక్కల పెంపకం పార్కుల అభివృద్ధి, విద్యుత్తు మొదలైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అని చెప్పారు.

పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి పట్టణాన్ని అందాల పట్టణంగా తీర్చిదిద్దుతానని ఎన్నికలకు ముందు అమర్నాథ్ హామీ ఇచ్చి దానిని అక్షరాల అమలు చేస్తున్నారని అన్నారు. గడచిన మూడు సంవత్సరాల్లో అనకాపల్లి సర్వతోముఖాభివృద్ధికి అమర్నాథ్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న అమర్నాథ్ ను తిరిగి గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు జానకిరామరాజు మాట్లాడుతూ విద్యా, వైద్యాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రెండు కళ్ళుగా భావిస్తుందని చెప్పారు. వైసిపి కష్టాల్లో ఉన్నప్పుడు కూడా ఈ ప్రాంత ప్రజలు ఆ పార్టీకి అండగడగా నిలబడ్డారని అందుకే మంత్రి అమర్నాథ్ ఈ ప్రాంతాన్ని ఇంతగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందపాటి సునీత, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు జాజుల ప్రసన్నలక్ష్మి, జాజుల రమేష్, అనకాపల్లి డి.ఎం.అండ్ హెచ్.ఓ హేమంత్, జోనల్ కమిషనర్ వెంకటరమణ, ప్రధాన వైద్యులు రామమూర్తి, రత్నకుమారి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పలక రవి, యువజన విభాగం అధ్యక్షుడు జే.రమేష్, 84వ వార్డ్ ఇంచార్జ్ రాఘవ, వైయస్ఆర్సీపీ స్థానిక నాయకులు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ-వారణాసి నడుమ గంగా పుష్కరాల ప్రత్యేక రైళ్లు

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు.

ఎక్కువ సంఖ్యలో యాత్రికులు వారణాసికి వెళ్లేందుకు వీలుగా విజయవాడ, తిరుపతిల నుంచి వారణాసికి మరిన్ని ప్రత్యేక రైళ్లను మంజూరు చేసేలా కృషి కొనసాగిస్తున్నట్లు ఎంపీ జీవీఎల్ తెలిపారు.

## ఏడేళ్లలో మూడురెట్లు పెరుగనున్న భారత ఎగుమతులు : గోయల్

సాధించడానికి భారీ పెట్టుబడులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరం ఉంటాయి. ఇటీవల కాలంలో పెట్టుబడులు, పరస్పర సహకారం, సంయుక్త సంస్థల ఏర్పాటు లాంటి అంశాలలో భారతదేశం, ఫ్రాన్స్ దేశాల మధ్య సంబంధాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. గ్రీన్ టెక్నాలజీ రంగంలో భారతదేశానికి ఫ్రాన్స్ సహకారం అందించింది. పునరుత్పాదక ఇంధన రంగం, హరిత భవనాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన,నిర్మాణం, ఇంధన సామర్థ్యం, పారిశ్రామిక రంగం, వ్యవసాయం లాంటి రంగాల్లో రెండు దేశాలు కలిసి పనిచేయడానికి గల అవకాశాలు సమావేశంలో చర్చకు వచ్చాయి. తూర్పు యూరప్, మధ్యప్రాచ్యం మరియు ఆసియా దేశాల ఏఎఫ్ డి అధిపతి సిరిల్ బెల్లియర్. సదస్సు అనుసంధానకర్తగా వ్యవహరించారు.

**క్లిష్ట సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి:** అధునాతన కంప్యూటింగ్, కమ్యూనికేషన్స్, నెట్‌వర్కింగ్ టెక్నాలజీ, అధునాతన మెటీరియల్స్, ఇంజన్ టెక్నాలజీ, స్పేస్ టెక్నాలజీ, సిస్టమ్స్, సెన్సార్లు,పునరుత్పాదక ఇంధన రంగం, సెమీ కండక్టర్లు మైక్రోఎలక్ట్రానిక్స్, డైరెక్ట్ ఎనర్జీ, హైపర్‌సోనిక్స్ మొదలైన క్లిష్ట సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిలో పరస్పర సహకారం, పోటీ పెరుగుతున్నాయి.

సార్వభౌమాధికారం, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి అంశాలకు భారతదేశం, ఫ్రాన్స్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. క్లిష్ట సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి అనే అంశంపై జరిగిన సదస్సులో ఈ రంగంలో రెండు దేశాలు కలిసి పనిచేయడానికి గల అవకాశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. సాంకేతిక రంగంలో భారతదేశం,ఫ్రాన్స్ దేశాల మధ్య సహకారం చర్చకు వచ్చింది. డిజిటల్ వ్యవహారాల రాయబారి, యూరప్ మరియు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి హెన్రీ వెర్డియర్ సదస్సు అనుసంధానకర్తగా వ్యవహరించారు.

రక్షణ సహకారం: ఆత్మనిర్భర్ భారత్ ద్వారా భాగస్వామ్య భవిష్యత్తును :

ఇండో పసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న సవాళ్లతో సహా అభివృద్ధి చెందుతున్న భౌగోళిక రాజకీయాలు , అంతరిక్ష రంగం సైబర్‌స్పేస్ వంటి కొత్త రంగాలలో ఎదురవుతున్న పోటీ, సవాళ్లు నేపథ్యంలో రెండు దేశాల మధ్య పరస్పర సహకారం ప్రాధాన్యతను గుర్తు చేశాయి.రక్షణ ప్లాట్‌ఫారమ్‌లు, పరికరాలు, సాంకేతికత రంగాల్లో భారతదేశానికి ఫ్రాన్స్ దీర్ఘకాలంగా సహకారం అందిస్తోంది. కేవలం సరఫరాకు మాత్రమే రెండు దేశాల మధ్య సహకారాన్ని పరిమితం చేయకుండా రక్షణ సాంకేతికతలను అభివృద్ధి, రూపకల్పన రంగాల్లో సహకారం సాధించడానికి గల అవకాశాలు సదస్సులో చర్చకు వచ్చాయి. సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ సదస్సు అనుసంధానకర్తగా వ్యవహరించారు.

**భారత్-ఫ్రాన్స్ కలయిక ద్వారా యూరప్, ఇండో పసిఫిక్ ప్రాంతం అభివృద్ధి'**

ఈయూ లో గత మూడు సంవత్సరాలుగా ఫ్రాన్స్ అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానంగా గుర్తింపు పొందింది. ఫ్రాన్స్ దేశంలో విదేశీ పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఫ్రాన్స్‌లో పెట్టుబడులు పెడుతున్న ఆసియా దేశాలలో భారతదేశం అగ్రగామిగా ఉంది. భారతదేశం పెట్టుబడుల విలువ తక్కువగా, కొన్ని రంగాల్లో మాత్రమే పరిమితం అయ్యింది. . బ్రెగ్జిట్ అనంతర %జుఖ% నేపథ్యంలో భారతీయ కంపెనీలు తమ యూరోపియన్ వ్యూహాన్ని సమీక్షిస్తున్నాయి. భారతదేశ పెట్టుబడులకు ఫ్రాన్స్ తదుపరి పెద్ద గమ్యస్థానంగా మారే అవకాశం ఉంది. భారతీయ కంపెనీలు ఫ్రాన్స్‌లో ఎలా ఎక్కువ పెట్టుబడి పెట్టవచ్చనే అంశంపై సదస్సులో చర్చించారు. సదస్సుకు ఎఫ్ఐఈఓ అధ్యక్షుడు ఎ శక్తివేల్ అధ్యక్షత వహించారు.

సీఈఓ లతో రౌండ్ టేబుల్ సమావేశం:

భారతదేశం, ఫ్రాన్స్ దేశాలకు చెందిన దాదాపు సంస్థల సీఈఓ లు పాల్గొన్న రౌండ్ టేబుల్ సమావేశంలో కేంద్ర వాణిజ్యం పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం , ప్రజా పంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ప్రసంగించారు. ఫ్రాన్స్ విదేశీ వాణిజ్యం, ఆర్థిక వ్యవహారాలు, విదేశాల్లో నివసిస్తున్న ఫ్రెంచ్ పౌరుల సంక్షేమ శాఖ మంత్రి ఒలివర్ బెచ్ట్ ప్రవాస భారతీయులు,వ్యవసాయం, పర్యాటకం, రక్షణ, తయారీ, ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్, ఏరోస్పేస్ వంటి రంగం సీఈఓ లు రౌండ్‌టేబుల్‌లో పాల్గొన్నారు. ఫ్రాన్స్‌లోని భారత రాయబారి శ్రీ జావేద్ అష్రఫ్, సీఐఐ ఉపాధ్యక్షుడు, ఐటీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సంజీవ్ పూరి, సీఐఐ డీజీ శ్రీ చంద్రజిత్ బెనర్జీ, అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమావేశంలో ప్రసంగించారు.

## ఏయూలో ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీ ప్రారంభం

చేపడుతోందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణ రావు, ఆచార్య కె.శ్రీనివాస రావు, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, సెంటర్ సిఈఓ ఎస్.కె వెంకట సతీస్, డైరెక్టర్లు బి.ఆర్ రమేష్ చంద్ర, వి.సత్యనారాయణ, డాక్టర్ ఓ.ఆర్.ఎం రావు, డి.వి గిరిబాబు, శంకర్ క్రిష్ణన్ పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రాంగణంలో వివిధ రకాల డ్రోన్‌లను ఎగురవేసి వాటి పనితీరు ప్రత్యక్షంగా పరిశీలించారు.

## విశాఖ నూతన సీపీగా త్రివిక్రమ వర్మ బాధ్యతల స్వీకారం

సిహెచ్ శ్రీకాంత్ నుంచి భాద్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ విశాఖ నగరంలో పని చేయడం నాకు చాలా గర్వకారణంగా ఉందని అన్నారు కేసులును చేధించడం లోను, గంజాయి నిర్మూలన లోను, శాంతి భద్రత కాపాడడం లోను సిబ్బంది చూపిన చొరవ మరువ లేనిదని అన్నారు.

నూతన సీపీ త్రివిక్రమ్ వర్మ కూడా ఇదే తరహాలో సిబ్బంది సహాయ సహకారాలు అందించాలన్నారు ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన త్రివిక్రమ్ వర్మ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

విశాఖ సమాచారమ్

గురువారం 13-04-2023

## మీ ధ్యాసే... మీ పరిణామానికి బీజం!

జీవితాన్ని రెండుగా విభజించారు యోగులు

1. మారుతూ వుండేది

2. శాశ్వితంగా వుండేది

ఎప్పుడూ మారుతూ వుండేది.. మన శరీరం
ఎప్పుడూ మారుతూ వుండేది...మన మనసు
ఎప్పుడూ మారుతూ వుండేది...మన ఆలోచనలు

ఎప్పుడూ మారుతూ వుండేది ఒకటి వుండాలంటే...
ఎప్పుడూ మారనిది "ఒకటి ఎదో " దాని మూలంలో
తప్పక వుండే వుండాలికదా, అదే బహుశా ఆత్మ.

కదిలే ఖగోళాల వెనుక కదలని ఆకాశంలా...
ఎప్పుడూ మారనిది..ఆత్మగా భావించారనుకుంటా ఒక వ్యక్తి పంచభూతాలను కలిపి శరీరంగా కలిగి ఉన్నాడు. అంటే మిగిలిన 4 భూతాలు ఎక్కడ స్థితి పొందివున్నాయో, ఆ 5 వది బహుశా.. ఆ శరీరం తాలూకూ ఆత్మ ఐఉండాలి.

ఇంగువ కట్టిన గుడ్డముక్కకి,
దాని వాసన వచ్చినట్టు, 4 భూతాల ద్వారా పొందిన అనుభవాల విషయ వాసనలు కొన్ని
. బలియంగా కలిగినపుడు, వాటి సారం కొంత కాలం పాటు ఆ 5వ దానిలో విలీనం ఐవుంటాయి కావొచ్చు.

కనుక అకాశం వంటి ఆత్మని ధ్యాసద్వారా
ధ్యానం ద్వారా నిర్మలం చేస్తూన్నపుడు.. దానిలోని నిర్మ్యాల్యాలు కరిగిపోయిదాని ఒరిజినల్ విశ్వపు స్థితిని పొందుతుంది. అలా ధ్యాన భావన 5వ దానిలో పాదుకొనటమే అనంత విశ్వంతో connect అవటం.

మీరు నిద్రలోవుంటే కలలతో connect కాగలరు
మీరు మెలకువలో వుంటే భౌతిక ప్రపంచంతో connect కాగలరు. ఒకవేళ మీరు ధ్యానంలో వుంటే విశ్వచేతనతో connect కాగలరు..
మీరు సమాధిస్థితిలో వుంటే..మీరే విశ్వప్రజ్ఞగా మారిపోగలరు. మీ ధ్యాసే మీరు కాబట్టి..!!

మీ ధ్యాస 1.మారుతూ వుండేదానిపై కావొచ్చు.
2. శాశ్వితంగా వుండేదానిపై కావొచ్చు.

కనుక మీ ధ్యాసే... మీ పరిణామానికి బీజం.!!

సర్వే వేదా యత్పద మామనన్తి
తపాంసి సర్వాణి చ యద్వదంతి!
యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరన్తి
తత్తే పదం సంగ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్!!

సకల వేదములు దేనిని పరమావధిగా చెప్పుతున్నాయో, ఏది సమస్త తపస్సులకు పరమావధి అని పిలవబడుతోందో, దేనిని కోరి ప్రజలు బ్రహ్మచర్య వ్రతాన్ని అవలంభిస్తున్నారో.

దానిని సంగ్రహంగా 'ఓం' అని నీకు చెబుతున్నాను.

ఏతద్ధ్యేవాక్షరం బ్రహ్మ ఏతద్ధ్యేవాక్షరం పరం
ఏతద్ధ్యేవాక్షరం జ్ఞాత్వాయో యదిచ్ఛతి తస్యతత్!

ఇదే అక్షర బ్రహ్మం. నాశరహితమైన ఆత్మ. పరతత్వం అంటే ఇదే.

ఈ అక్షరమే అన్నిటికన్నా చశ్రేష్ఠమైనది.

ఈ అక్షర జ్ఞానాన్ని పొందిన వ్యక్తి తాను ఏం కాదలిచాడో అదే అవుతాడు.

అంటే అతడు ఆ బ్రహ్మలో ఐక్యమై ముక్తుడు కావచ్చు. లేదా దేహంలో ఉంటూనే జీవన్ముక్తుడై జగత్తుకు సేవ చేస్తూ ఉండిపోవచ్చు. అది అతని ఇష్టం..

## 11 వ వార్డు లో మా నమ్మకం నువ్వే జగన్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 11వ వార్డులో మహా విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్త అక్కరమాని విజయనిర్మల ఆదేశాల మేరకు పార్వతీ నగర్ 15 వ సచివాలయం ప్రాంతంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని బుధవారం ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు 11వ వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాసరావు, 15 వ సచివాలయం కన్వీనర్లు కాళ్ళ సూరిబాబు, షేక్ గౌష్య గృహసారధులు ముగడ గోపి, కాళ్ళ అప్పలరాజు, కనకల పైడిరాజు, చొక్కర రఘు, ప్రభాకర్గంట, సౌజన్య ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకొని వారి అనుమతితో జగనన్న స్టిక్కర్లను గోడలకు అతికించారు.

## ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ ను గాలికి వదిలేసిన ప్రభుత్వం

### ఎమ్మెల్యే పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల జీవనాడి ఐనా సుజల స్రవంతి ప్రాజెక్ట్ ను వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసిందని మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ కు రియల్ ఎస్టేట్ వ్యాపారం మీద ఉన్న శ్రద్ధ రైతులు మీద లేదని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

బుధవారం కశింకోట మండలం, అడ్డాం గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పీలా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా నిరంకుశ పాలనపై కరపత్రాలను పంపిణీ చేసారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని అన్నారు. ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగపడే సుజల స్రవంతి ప్రాజెక్ట్ పై మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎందుకు జగన్ మోహన్ రెడ్డి అడగడం లేదని అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ కు రైతులు కన్నా మంత్రి పదవే ఎక్కువని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ రాగానే సుజల స్రవంతి ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, అక్కు నాయుడు, చిరికి సన్యాసి నాయుడు, కన్న బాబు, వర్మ, దుర్గా ప్రసాద్, ద్వారపు రెడ్డి సత్తిబాబు, ఆండ్రా ప్రసాద్, అయ్యల నాయుడు, కచ్చాల్ల సత్తిబాబు అడ్డాం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హౌస్ కీపింగ్ కుకింగ్ కేర్ టేకర్ అంశాలపై శిక్షణ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా.హౌస్ కీపింగ్, కుకింగ్, మరియు కేర్ టేకర్ శిక్షణ తో పాటు గల్ఫ్ దేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమానికి 18 నుండి 45 సంవత్సరాలు లోపు గల మహిళా అభ్యర్థుల నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ దరఖాస్తులు కోరుతోంది.ఈ కార్యక్రమంలో భాగం గా రాష్ట్రం లో మూడు చోట్ల అనగా తూర్పు, పశ్చిమ గోదావరి మరియు కడప జిల్లాలో హౌస్ కీపింగ్, కుకింగ్ మరియు కేర్ టెకర్ అంశాలపై శిక్షణ ప్రారంబించింది.ఈ శిక్షణ లో భాగముగా విదేశాలలో అనుసరించే మత పరమైన సంస్కృతులు, వారి పద్ధతులు, అలవాట్లు విధానాలు తో పాటు అయా దేశాల చట్టాల గురించి అవగాహన కల్పించడం తో పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.శిక్షణ అనంతరం వీరికి గల్ఫ్ దేశాలలో ఉపాధి చూపించడం జరుగుతుంది.

**శిక్షణ వలన ఉపయోగాలు:**

ప్రభుత్వ అజమాయిషీ లో జరిగే కార్యక్రమం కాబట్టి నకిలీ ఏజెంట్లు బారిన పడి మోసపోవడం అనేది ఉండదు. వీరి ఉపాధికి ప్రభుత్వం భాధ్యత వహిస్తుంది.ఉపాధి పొందే ప్రాంతం యొక్క పరిస్థితులు అక్కడి ప్రజల మత పరమైన అచారాలు, భాష వంటి వ్యవహారాలపై శిక్షణ పొందుతారు కాబట్టి సదరు విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉంటారు.అ దేశపు చట్టాలపై పూర్తి అవగాహన కల్పిస్తారు కాబట్టి పొరపాట్లు చేయడానికి అస్కారం ఉండదు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా సంభందిత విభాగాలలో తగిన శిక్షణ పొందడం వలన ఎటువంటి శిక్షణ లేని వారి కంటే మరింత అధిక ఆదాయం గల మెరుగైన ఉపాధి అవకాశాలు తో పాటు ఉద్యోగ భద్రత కలిగి ఉంటారు.ఉపాధి పొందడానికి వెళ్లిన ఉద్యోగి కి పనికి తగ్గట్టు ఆ దేశ చట్టాల ప్రకారం తగిన జీతభత్యాలు పొందుతున్నారో లేదో గమనించడం తో పాటు అక్కడ జీత భత్యాలలో మరియు పనిచేసే ప్రాంతం లో ఏమైనా ఇబ్బందులు తలెత్తిన సందర్భం లో భారత రాయబార కార్యాలయం భాధ్యత తీసుకుని వహిస్తుంది. వారికి తగిన సహాయం అందిస్తుంది.

**ఎవరు అర్హులు:**

1. 5 వ తరగతి చదివి ఉండాలి. 2. చదవడం రాయడం తెలిసి ఉండాలి 3. వయసు 18 నుండి 45 లోపు ఉండాలి. 4. మహిళలు కు మాత్రమే ఈ శిక్షణ. మరిన్ని వివరాలు కు దయచేసి సంప్రదించండి ఎం.శివ-8309561123 మరుయు ఎం ప్రసన్న కుమార్-8142565416 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నైపుణ్య అభవృద్ధి సంస్థ జిల్లా అధికారి టి చాముండేశ్వరరావు,ను సంప్రదించాలి.

## వైయస్సార్ ఈ.బి.సి నేస్తం నిధులను విడుదల చేసిన ముఖ్యమంత్రి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఉదయం ప్రకాశం జిల్లా మర్కాపురం లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని వైయస్సార్ ఈ.బి.సి నేస్తం పథకం రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో జిల్లా వ్యాప్తంగా రూ.11,89,65,000 మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు అందజేసారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ రెండవ విడత ఈబీసీ నేస్తం పథకం ద్వారా జిల్లాలో 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న 7931 మంది అగ్రవర్ణ పేదలకు రూ.11.89 కోట్లు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఈబీసీ నేస్తం పథకానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత సచివాలయం లో అధికారులకు తెలియజేసినట్లు అయితే వారు వెంటనే పరిష్కరిస్తారన్నారు .

ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల పేదల సంక్షమమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అన్నారు. కుల, మత, వర్గ బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘతన తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అగ్ర వర్ణ కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన పేదలను గుర్తించి వారికి కూడా సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ.బి.సి. నేస్తం పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని వివరించారు.

ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జి పూర్ణిమ దేవి, మహిళా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 4864 మందికి ఈబిసి నేస్తం



**అనకాపల్లి/నర్సీపట్నం), (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన, అగ్రవర్ణాలకు చెందిన 45 నుంచి 60 సంవత్సరాల వయసు గల మహిళలకు, రెండో విడత ఈబిసి నేస్తం విడుదల చేశారు. ఈ పథకంలో భాగంగా ఒక్కొక్కరికీ రూ.15వేలు చొప్పున 4,864 మందికి రూ.860.70 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అందజేశారు. నర్సీపట్నంలో ప్రైవేట్ ఫంక్షన్ హాలులో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు ముందుగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో రెండో విడత ఈబిసి నేస్తం కార్యక్రమాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. బటన్ నొక్కి మహిళల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించిన అనంతరం, మహిళలకు జిల్లా కలెక్టర్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలోరెవిన్యూ డివిజనల్ అధికారి జయరాం, జిల్లా బిసి కార్పొరేషన్ ఈడి జి.పెంటోజీరావు, బీసీ సంక్షేమ శాఖ డిడి కే.రాజేశ్వరి, రాష్ట్ర మత్స్య కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలా గురువులు, ఎంపీపీ ఎస్.రాజేశ్వరి, ఎంపీడీవో జయ మాధవి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## 9 వ వార్డులో గడపగడపకి మన ప్రభుత్వం

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో గల జీవీఎంసీ 9 వార్డు పరిధిలో సంజీవ్ నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ ఆధ్వర్యంలో గడప గడపకి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వంలో వస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి గడపకు వివరించారు.

అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన,వసతి దీవెన, లాంటి ఎన్నో ఉన్నత విద్యులు చదువుకోవడానికి ఉపయోగపడే సంక్షేమ పథకాలను జగనన్న ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉమ్మిడి దాస్,



సచివాలయం కన్వీనర్లు, స్థానిక వైకాపా నాయకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోనేం చెరువు ను బ్యూటీఫికెషన్ ట్యాంక్ గా రంగం సిద్ధం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో కొగుంట పంచాయతీ బుడ్డిబంధ గ్రామంలో ఉన్న కోనేం చెరువు ని బ్యూటిఫికెషన్ ట్యాంక్గా తయారు చేసేందుకు రంగం సిద్ధం అవుతుంది.ఈ రోజు చెరువును మండల ఈ ఓ పీ ఆర్ డి. రమణయ్య సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి సూర్య కుమార్ వరహాలు మాట్లాడుతూ కోనేం చెరువు ను బ్యూటిఫికెషన్ ట్యాంక్ గా త్వరలో పనులు ప్రారంభం చేస్తామని ఆహ్లాదకర వాతావరణం నెలకొలిపె విధంగా చర్యలు లు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి మహేష్, గృహ శారదులు వీరబద్ర రాజు, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కొత్తూరు ఎర్ర చెరువు చుట్టూ నిర్మించనున్న వాకింగ్ ట్రాక్ పనులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం పరిశీలించారు. నాణ్యతతో కూడిన వాకింగ్ ట్రాక్ ను నిర్మించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే, పెద్దలకు ఆహ్లాదకరంగా, పిల్లలు అడుకునేందుకు వీలుగా పార్కు నిర్మాణ పనులు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్కు నిర్మించే ప్రదేశానికి సంబంధించి త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని ఈలోగా వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. మంత్రి అమర్నాథ్ వెంట అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, బీసెట్టి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ వేలంపాట వాయిదా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, జోన్-4, సూర్యాభాగ్ నందు పూర్ణా మార్కెట్ (ఎస్ వి పి మార్కెట్), రామకృష్ణా మార్కెట్ (రైతు బజార్), రెల్లి వీధి రోడ్ సైడ్ మార్కెట్లకు, ఖాళీగా ఉన్న వివిధ షాప్ రూములు(71 షాప్ లు) ఇచ్చిన తేది నుండి తేదీ.31-03-2024 వరకు ఆశీలు వసూలు చేసుకొనుటకు గాను, ఖాళీ గా ఉన్న వివిధ షాప్ రూములకు ఇచ్చిన తేది నుండి 3 సంవత్సరంల కాలమునకు లీజు ఇచ్చుటకు గాను తేదీ.04-04-2023న ఉదయం 11.00 గంటల నుండి జోన్-4 కార్యాలయంలోని 4వ అంతస్తులోని మీటింగ్ హాలు నందు బహిరంగ వేలం నిర్వహించడమైనది. కానీ ఈ వేలంపాట నందు ఎవరు వేలంపాట పాడుటకు ఆసక్తి చూపనందున ఈ యొక్క బహిరంగ వేలంపాటను తేది.19.04.2023న ఉదయం 11 గంటలకు వాయిదా వేయడం జరిగినది. కావున ఈ యొక్క వేలంపాటలో ఆసక్తి ఉన్నవారు బహిరంగ వేలంపాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనదని జోన్-4 జోనల్ కమిషనర్ శివ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

పూర్తి వివరముల గూర్చి కార్యాలయపు పని వేళలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు పర్యవేక్షకుని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

## ఘనంగా శ్రీరామాలయం వార్షికోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి, నెయ్యిలవీధి, శ్రీరామ మందిరం ట్రస్ట్ వారి ఆధ్వర్యములో మంగళవారం 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ సీతా రాముల వారికి ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు, సాయంత్రం 6 నుండి 8 వరకు ఉయ్యాల సేవ కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి, అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని, శ్రీహరిపద సంకీర్తన సంస్థానం, గాజువాక సంకీర్తన, కోలాటం బృందాలు పాల్గొన్నారు, ఈ సంస్థల అధ్యక్షా కార్యదర్శులు కాంద్రేగుల అరుణ, తాడికొండ లలిత, తిమ్మాపాత్రుని లక్ష్మిచక్రవర్తి సేవలో, అలయ నిర్వాహకులు కోడూరు త్రినాధ్, కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.నాగలక్ష్మి



విజయనగరం, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టర్ గా ఎస్.నాగలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. కలెక్టర్‌గా తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగలక్ష్మికి, జిల్లా అధికారులు, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, ఎన్‌జీఓలు, వివిధ శాఖల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

**సమన్వయంతో ముందుకు వెళ్తాం**

ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని సమన్వయంతో పనిచేసి, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. తమను నేరుగా కలిసి సమస్యలు ఏవైనా చెప్పుకోవచ్చని సూచించారు. జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి బాటలో నడిపేందుకు ప్రతీఒక్కరూ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా బొబ్బిలిలో వెంకటేశ్వరా డిజిటల్ ఫ్లెక్స్ షాప్ ఘనంగా ప్రారంభం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మండలం, సీతానగరం మండలం, అంటిపేట గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు స్టేట్ డైరెక్టర్ సనపతి తిరుపతి రావు, ఎంపీటీసీ సభ్యులు సెనాపతి నిర్మల కుటుంబ సభ్యులు స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా చేసుకొని స్థానిక ఎమ్మెల్యే శ్రీ అలజంగి జోగారావు గారి సహకారంతో ఆయన ఆశీసులతో తమ గ్రామానికి దగ్గరగా గల బొబ్బిలి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ వెంకటేశ్వరా డిజిటల్ ఫ్లెక్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం నేడు జరగగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు సమక్షంలో ఘనంగా ప్రారంభము చేయడం జరిగినది. స్వయం ఉపాధి కల్పనకై శ్రీ వెంకటేశ్వరా డిజిటల్ ఫ్లెక్స్ షాప్ ఏర్పాటు చేయడం శుభ సూచికం అని వ్యాపార అభివృద్ధి సమృద్ధిగా జరగాలి అని, కుటుంబానికి బాసటగా నిలిచి యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రానించాలి అని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, ఎక్స్ జెడ్పీటీసీలు అంబటి కృష్ణం నాయుడు, తేంటు వెంకట అప్పల నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు ఆర్వీ, ఉప సర్పంచ్ బి తిరుపతి రావు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తదితరులు. పాల్గొన్నారు.

## పరిశ్రమల వార్షిక సర్వేపై ఎన్‌ఎస్‌వో వర్క్‌షాప్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): పరిశ్రమల వార్షిక సర్వే (ఏఎస్ఐ)పై ప్రత్యేకంగా వర్క్‌షాప్ నిర్వహించినట్లు జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌వో) కాకినాడ ఆఫీస్ ఇన్‌ఛార్జ్ బి.ప్రసాద్‌బాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని శాంపిల్ సర్వే కార్యాలయం ఏటా పారిశ్రమల సమాచార సేకరణకు వార్షిక సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే జాతీయ గణాంక చట్ట పరిధిలో పరిశ్రమల సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంపెనీ చట్టంలోని 2 ఎం(i), 2 ఎం (ii) కింద నమోదైన పారిశ్రామిక యూనిట్లకు ఇప్పటికే నోటీసులు అందజేశామని.. నెల రోజుల్లోగా ఏఎస్ఐ రిటర్న్‌లు సమర్పించాల్సి ఉంటుందని వెల్లడించారు. రిటర్న్‌లను ఆన్‌లైన్ విధానంలో ఎలా సమర్పించాలనే దానిపై అవగాహన కల్పించేందుకు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు తెలిపారు. అదే విధంగా జరిమానాలను నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ స్టాటిస్టికల్ అధికారులు ఆర్.శ్రీనివాస్, ఇ.రమేష్, యు.బేబీ కుమారి, ఏడీ కృపానిధి తదితరులతో పాటు 50 పారిశ్రామిక యూనిట్ల ప్రతినిధులు హాజరయ్యారు.

## వరహా లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న పంచాయతీరాజ్ కమిషనర్ దంపతులు



సింహాచలం, (విశాఖ సమాచారమ్): శ్రీశ్రీశ్రీ వరహాల లక్ష్మి నరసింహ స్వామి సింహాచలం వారిని దర్శించుకున్న పంచాయతీరాజ్ కమిషనర్ ఏ .సూర్యకుమారి ఐఏఎస్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి వి. త్రినాధరావు స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభం ఆలింగనం తదుపరి స్వామి వారి దర్శనం అనంతరం వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## జగన్నాథపురం వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అలజంగి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జగన్నాథపురం 30వ వార్డు శ్రీశ్రీశ్రీ యర్రా కంచమ్మ దేవాలయం ఎదురుగా సీసీ కాలువల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు జగన్నాథపురం గ్రామంలో గల అతి పురాతన మంచినీటి సరఫరా ట్యాంక్ ఆధునీకరణ పనులకు హామీ ఇస్తూ అవసరం అయినా అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు 29, 30 & 2 వార్డులలో వ్యాపించి ఉన్న కోనేరు సుందరీకరణకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుని అభివృద్ధి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం పార్వతీపురం పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల జగన్నాథపురం గ్రామం వార్డులలో పలు అభివృద్ధి పనులకు బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారుల సమక్షలో ఘనంగా శంఖుస్థాపన నిర్వహించడం జరిగినది. అభివృద్ధి పనులలో ప్రధానంగా ఎర్ర కంచెమ్మ గుడికి ఎదురుగా గల పురాతన మురుగు కాలువలు స్థానంలో ఆధునిక సీసీ డ్రైన్ నిర్మాణం చేపట్టనున్నారు, అలానే గుడికి దగ్గరలో గల మంచి నీటి సరఫరా ట్యాంక్ ను ఆధునీకరించి అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలానే కోనేటి సెందరీకరణ పనులకు అవసరం అయిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ కమిషనర్, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక కౌన్సిలర్ సభ్యులు అర్ చిన్నం నాయుడు, వై త్రినాథ, అర్ బంగారి నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు బి శ్రీదేవి, స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి పిల్లలకు టీకాలు వేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): హైరిస్క్ ప్రాంతాల్లో పిల్లలకు పూర్తి స్థాయిలో టీకా నిర్వహణపై వైద్య సిబ్బంది దృష్టి సారించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన పట్టణ శివారు ప్రాంతాలను సందర్శించి పిల్లల టీకా కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేస్తూ ముఖ్యంగా మురికి వాడలు,శివారు మరియు మూల ప్రాంతాలు,వలస కార్మికులు,సంచార జీవనం గడిపేవారు. ఇటుక బట్టీ,గృహ నిర్మాణ కోసం తాత్కాలిక జీవనం సాగించే ప్రదేశాలు మొదలగు హై రిస్క్ ప్రాంతాలను సిబ్బంది గుర్తించి పై కారణాల వల్ల అక్కడ పిల్లల్లో ఎవరికైనా షెడ్యూలు ప్రకారం వేయబడని టీకా ఉంటే వెంటనే వేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. తద్వారా సంబంధిత వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు.

తదుపరి మూడవ వార్డులో వైద్య సిబ్బంది నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేసి, ఆర్ సి హెచ్ రిజిస్టర్లను పరిశీలించారు. వేసవి రీత్యా వ్యాక్సిన్ యొక్క ఉష్ణోగ్రత స్థితిని ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది పరిశీలించాలని సూచించారు. గర్భిణీలకు,పిల్లలకు వేస్తున్న టీకాలు,వాటి ఆవశ్యకత పై అక్కడ వారికి డి ఐ ఒ జగన్మోహనరావు అవగాహన కల్పించారు. అదేవిధంగా రక్తహీనత నివారణకు ఐరన్ సిరప్స్, ఐరన్ మాత్రలు, పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు.

ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్,ఎ ఎన్ ఎమ్ దుర్గమ్మ ,ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ విడత వై.యస్.ఆర్ ఇబిసి నేస్తం విడుదల



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రెండవ విడత ఇబిసి నేస్తం నిధులు బుధ వారం విడుదల అయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో నిర్వహించిన ఇ.బి.సి నేస్తం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. "వై.యస్.ఆర్. ఈ.బి.సి. నేస్తం" పథకం క్రింద 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ కులాల మహిళలకు రూ.15,000/- చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. రెండవ విడత (2022-23) క్రింద జిల్లాకు చెందిన 1370 మంది మహిళా లబ్ధిదారులకు రూ.2.055 కోట్లు నేరుగా లబ్దిదారులు బ్యాంకు ఖాతాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమ చేసారు. మొదట విడత (2021-22) క్రింద 1082 మంది మహిళా లబ్దిదారులకు 1.623 కోట్లు రూపాయలు విడుదల చేయడం జరిగింది.

ఈ.బి.సి నేస్తం లబ్దిదారులు ఆర్థిక సహాయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పార్వతీపురం పట్టణానికి చెందిన కె.రాధ మాట్లాడుతూ గతంలో కూలి పనులు చేసుకుని జీవనం సాగించే మాకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈబిసి నేస్తం నగదు తో కిరాణా వ్యాపారాన్ని ప్రారంభించానని తెలిపారు. నెలకు సుమారు పదిహేను వేల రూపాయలను సంపాదించుకుని కుటుంబంతో ప్రశాంతంగా జీవనాన్ని గడుపుతున్నానని, తమ కుమారుడు బిటెక్ చదువుతున్నాడని వాడికి విద్యాదీవెన పథకం ద్వారా రూ.40 వేలు పొందామన్నారు. డ్వాక్రా రుణమాఫీ నగదు కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తన ఖాతాలో జమ చేసారని తద్వారా రూ.11 వేలు అందాయని పేర్కొన్నారు.పార్వతీపురం బెల్గాంకు చెందిన ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ ఈబిసి నేస్తం ద్వారా అందిన నగదుతో క్యాటరింగ్ సామానులు కొనుగోలు చేసి, వాటిని అద్దెకు ఇచ్చి ఉపాధి పొందుతున్నానని తెలిపారు. దారపు రీళ్ల వ్యాపారం చేసి నెలకు సుమారు ఆరు వేల రూపాయలను సంపాదించి కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, తన భర్తకు వృద్ధాప్య పెన్షన్ కూడా ఈ ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. టిడ్కో ఇల్లు కూడా అందడంతో ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నానని వివరించారు.పార్వతీపురం బందారువాని వీధికి చెందిన జి.కుమారి మాట్లాడుతూ ఈబిసి నేస్తం పథకం ద్వారా తనకు రెండో విడత డబ్బులు తన ఖాతాలో జమ అయ్యాయని అన్నారు. ఈ నగదుతో ఇంటి వద్దనే గుడ్ల వ్యాపారం చేస్తూ నెలకు సుమారు రూ. 7 వేలు సంపాదిస్తున్నానని వెల్లడించారు. నా భర్తకు వృద్ధాప్య పింఛన్ కూడా ఈ ప్రభుత్వం అందజేస్తోందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.పార్వతీపురం బ్రాహ్మణ వీధికి చెందిన వి.శ్రీదేవి మాట్లాడుతూ గతంలో ఆర్థిక అవసరాలకు బయట నుండి డబ్బులు వడ్డీకి తెచ్చి వ్యాపారం చేసి, కుటుంబాన్ని పోషించేదానినని అన్నారు. కానీ ఇప్పుడు జగన్ ప్రభుత్వం వచ్చాక ఈబిసి పథకం ద్వారా తనకు రూ.15 వేలను ఖాతాలో జమ చేశారని, ఆ డబ్బుతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాని తెలిపారు. వితంతు పింఛన్ డబ్బులు కూడా జగన్ అన్న ఇస్తున్నాడని ఆ డబ్బుతో ఆనందంగా జీవిస్తున్నాని, అలాగే తనకు జగనన్న ఇల్లు కూడా మంజూరు అయిందని, సొంత ఇంటి కల నెరవేరిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కె.సరస్వతి మాట్లాడుతూ గతంలో తనకు చిన్న కిళ్ళీ బడ్డీ ఉండేదని, జగన్ అన్న ప్రభుత్వం వచ్చాక ఈబిసి పథకం ద్వారా తనకు రూ.15 వేలను ఖాతాలో జమ చేసారని ఆనందంగా తెలిపారు. ఆ డబ్బుతో చిన్నగా ఉండే తన పాన్ షాప్ ను పెద్దదిగా చేసుకుని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ కుటుంబంతో ఆనందంగా గడుపుతున్నాని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, బిసి కార్పొరేషన్ ఏఇఓ గోపి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా నూకాంబిక అమ్మవారి నెల పండగ చాటింపు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో మంగళవారం ఈనెల 19న అమ్మవారి నెల పండగ, జాతర మహోత్సవ సందర్భంగా అమ్మవారి నెల పండగ చాటింపు మహోత్సవం ఘనంగా జరిగింది. ఘటాలకు గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణ పుర వీధుల గుండా అమ్మవారి చాటింపు నెల పండగ వరకు ప్రచారం జరుగుతుందని ఆలయ ఈవో బండారి ప్రసాద్, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరాలకు సిద్ధం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లాలో సూపర్ స్పెషాలిటీ స్థాయిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని క్వీన్స్ ఎన్ఆర్ఐ హాస్పిటల్స్ సీఈవో తుమరాడ చంద్రమౌళి అన్నారు. బుధవారం ఆయన పార్వతీపురం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా సూపర్ స్పెషాలిటీ, స్పెషాలిటీ వైద్య సేవలతో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను తమ క్వీన్స్ ఎన్ఆర్ఐ హాస్పిటల్స్ ద్వారా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

ఈ ఉచిత వైద్య శిబిరంలో నిపుణులైన ప్రముఖ వైద్యుల వైద్య సేవలతో పాటు కొన్నిరకాల మందులు, కొన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం వేసవితోపాటు రానున్న రోగాల సీజన్లో ప్రజలకు పలు రకాల రోగాలు ఆశించే అవకాశం ఉందన్నారు. అలాగే దీర్ఘకాలిక రోగులకు సైతం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తాను జిల్లాలోని కొమరాడ మండలం మాదలంగి గ్రామానికి చెందిన వాడను కావడంతో జిల్లా అంటే తమకు అమితమైన ఇష్టమన్నారు. ఈ నేపథ్యంలో తన వంతుగా జిల్లా ప్రజలకు వైద్య పరమైన సేవలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. కాబట్టి జిల్లాలోని అధికారులు, రాజకీయ నాయకులు, పెద్దలు స్వచ్ఛంద సంస్థలు ఎవరైనా ముందుకు వచ్చి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తే తమ క్వీన్స్ ఎన్ఆర్ఐ హాస్పిటల్స్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలకు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.




ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్రప్రయాగ్ జిల్లా లోని చిన్న గ్రామం తిల్వారా. ఈ గ్రామం మందాకిని నది ఒడ్డున ఉన్న గ్రామం. రుద్ర ప్రయాగ నుండి కేదార్ వెళ్లే యాత్రికులు ఈ ప్రాంతం మీదుగా వెళతారు. రుద్రప్రయాగ్ నుండి కేదార్ వెళ్లే ఎన్.హచ్. 107 మార్గంలో ఉంది. చుట్టు ప్రక్కల గ్రామాలకు ఇది ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉన్నందున రుద్రప్రయాగ్ నుండి కేదార్ వెళ్లే యాత్రికులు ఇక్కడభోజన వసతి ఏర్పాటు చేసుకుంటారు... Manidhar






క్రీ.పూ. 43 రోమన్ సామ్రాజ్యం లోని గొప్ప తత్వవేత్త "మార్కస్ సిస్రో" వజ్రపు తునకలు



Ravi

| | |
|---|---|
| 1. పేదలు: | రెక్కాడితేనే కానీ డొక్కాడని వాళ్ళు. |
| 2. ధనవంతులు: | పేదల రెక్కల కష్టాలతో డబ్బు కూడబెట్టే వాళ్ళు. |
| 3. సైనికుడు: | పై ఇద్దరినీ సమానంగా రక్షించే వాడు. |
| 4. పౌరుడు: | పై ముగ్గురి తరపున పన్నులు చెల్లించే వాడు. |
| 5. బ్యాంకర్: | పై నలుగురినీ దోచుకునే వాడు. |
| 6. లాయర్: | పై ఐదుగురినీ తప్పు దోవ పట్టించేవాడు. |
| 7. డాక్టర్: | పై ఆరుగురి దగ్గర డబ్బులు గుంజేవాడు. |
| 8. గూండా: | పై ఏడుగురినీ బెదిరించి భయపెట్టేవాడు. |
| 9. రాజకీయ నాయకుడు: | పై ఎనిమిదిమందినీ చెప్పుచేతల్లో పెట్టుకుని దర్జాగా కులికేవాడు. |

చెప్పి రెండువేల సంవత్సరాలయినా ఇప్పటికి ఏ మాత్రం విలువతగ్గని నగ్నసత్యాలు

# మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారాప్రజల మద్దతు పొందిన ఎమ్మెల్యే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం, సీతానగరం మండలం, లచ్చయ్యపేట గ్రామంలో బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఘనంగా చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు, గృహసారథలు, వైసీపీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకొని వారికి మన వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి, పొందిన ప్రయోజనాలతో పాటు గత ప్రభుత్వంలో మోసపోయిన, మోసగించిన విధానాన్ని విడమరిచి రెండు ప్రభుత్వాలకు మధ్య ఉన్న వ్యత్యాసం ఏమిటి అన్నది చెప్పడం జరిగింది. అలానే ప్రజా మద్దతు పుస్తకంలో పొందుపరిచిన ఐదు ప్రశ్నలను నేరుగా వారికి అడిగి అవును అని సమాధానం చెప్పినట్లయితే బుక్ లో టిక్ మార్క్ పెట్టి వారికి రసీదులు అందించి వారిచే మా భవిష్యత్తు మా పిల్లల భవిష్యత్తు జగన్ అన్నతోనే సాధ్యం అని మా నమ్మకం నువ్వే జగన్ వారంత తమ మద్దతు తెలుపగా వారి ఇంటి డోరుపై జగనన్నే మా భవిష్యత్తు అనే స్టికర్ ను మరియు ఫోన్ పై స్టిక్కర్ను అతికించి వారితో కలిసి ఫోటో దిగడం జరిగినది. సీఎం జగన్ పాలనపై నమ్మకం ఉంచి భవిష్యత్తులో కూడా మళ్లీ ఆయన పాలనే కావాలని, రావాలని ప్రజలు విశ్వసించడంతో పాటుగా ప్రభుత్వానికి మద్దతుగా వారి ఫోన్ల ద్వారా ప్రజలందరూ మిస్డ్ కాల్ ఇచ్చి వారి పూర్తి స్థాయి మద్దతు తెలపడం జరిగినది. పై కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ ప్రజలందరికీ ఎంతో మేలు చేస్తున్న మన ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని, రేపు ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ప్రతిపక్షాలు, పగటివేషగాళ్లు లేనిపోని కల్లబొల్లి మాటలు, అబద్ధాలు చెపుతారని వాటిని ఏవీ పట్టించు కోకుండా ప్రజాసంక్షేమ పాలనను కొనసాగిస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి బాసటగా నిలిచి మళ్లీ వచ్చే ఎన్నికల్లో ఆయనను సీఎంగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, ఎక్స్ జెడ్పీటీసీలు అంబటి కృష్ణం నాయుడు, తేంటు వెంకట అప్పల నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు పోల ఈశ్వర నారాయణ, ఆర్వీ, సర్పంచ్ చింతాడ కృష్ణ, స్టేట్ డైరెక్టర్ ఎస్ తిరుపతి రావు, అంటిపేట ఉప సర్పంచ్ బి తిరుపతి రావు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథలు, కార్యకర్తలు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంచార జీవనం గడిపే వారికీ, మురికివాడాలో టీకాలు వేయని వారిని గుర్తించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** వ్యాధినిరోధక టీకాలు, సార్వత్రిక టీకా కార్యక్రమం,టీకాల ద్వారా నివారించదగిన వ్యాదులు అంశాలపై వైద్యారోగ్యశాఖ డి ఐ ఒ లకు విజయవాడ లో నిర్వహించిన రీ ఓరియంటేషన్ వర్క షాప్ సమావేశానికి పార్వతీపురం మన్యం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల టీకాల నిర్వహణను మరింతగా బలోపేతం చేసేందుకు, తద్వారా లక్ష్యాలను సాధించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై ఇమ్యునైజేషన్ కు సంబందించిన రాష్ట్ర స్థాయి అధికారులు మరియు డబ్యూ హెచ్ ఒ (డబ్ల్యూ హెచ్ ఓ ) బృందం రెండు రోజులు శిక్షణ ద్వారా వివరించారని తెలిపారు. ప్రతి నెలకు సంబందించిన టీకా కార్యక్రమాల నిర్వహణ ముందస్తు ప్రణాళిక ఖచ్చితంగా సిద్ధం చేసుకోవాలని చెప్తూ ఈ ప్లాన్ లో ఉండే మొత్తం ఫార్మాట్ లను వివరించారన్నారు. ఈ ప్రకారమే నిర్దేశించిన ప్రాంతంలో సెషన్స్ నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి పిల్లకు టీకాలు పూర్తి స్థాయిలో టీకాలు వేయడం జరిగిందా పర్యవేక్షించాలని అటువంటి ప్రాంతాలైన వలస కార్మికుల నివాసం, వాహనాలు వెళ్లలేని మూల ప్రాంతాలు, గిరి శిఖర గ్రామాలు,ఇటుక బట్టీ కార్మికులు,సంచార జీవనం గడిపేవారు,మురికివాడ ప్రాంతాల్లో టీకా వేయబడని పిల్లలను గుర్తించి వెంటనే అవసరమైన టీకా వేయాలని అన్నారు. అదేవిదంగా క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఇంటింటి సర్వే చేసి టీకా వేయబడని వారుంటే గుర్తించాలని ఫలితంగా శతశాతం టీకా నిర్వహణ జరగడమే గాక, సమయానికి టీకా అందకపోవడం వల్ల ప్రబలే వ్యాదులు, వాటి వ్యాప్తి ని అరికట్టవచ్చని సూచించారని ఆయన అన్నారు. మీజిల్స్,రూబెల్లా,దిఫ్తీరియా, కోరింతదగ్గు, నవజాతశిశువుల దనుర్వాతం, ఏ ఎఫ్ పి మొదలగు వ్యాధులకు సంబంధించిన లక్షణాలను ఎక్కడైనా గుర్తిస్తే నిర్ధారణ పరీక్షలు కొరకు వారి నమూనా లను పంపించే విధానం, సంబంధిత ఫార్మాట్ లను ఏ విధంగా పూర్తి చేయాలో వివరించారన్నారు. వ్యాక్సిన్ నిల్వలు, వినియోగం నివేదికలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నమోదు చేయాలని ఫలితంగా జిల్లా కేంద్రాలకు సమయానికి వ్యాక్సిన్ ను అందుబాటులో ఉంచవచ్చని సూచించారాన్నారు. అదేవిధంగా టీకా కార్యక్రమ ప్రగతి నివేదికలకు సంబందించిన హెచ్ ఎమ్ ఐ ఎస్, ఆర్ సి హెచ్ పోర్టల్స్ ను వివరించారన్నారు. గ్రామ, మండల,పట్టణ స్థాయిలో టీకాల ఆవశ్యకతను, అవి నివారించే వ్యాధుల పై అవగాహన కల్పించాలని అన్నారు.

# ఘనంగా ఐఎస్‌టీడీ వ్యవస్థాపక దినోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఐఎస్టీడీ విశాఖపట్నం చాప్టర్ 53వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం పలు సంస్థల కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో సీఎండీ అతుల్ భట్ సమక్షంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శిక్షణ సంబంధిత కార్యకలాపాలను ప్రోత్సహించడంలో కృషి చేసినందుకు చీఫ్ జనరల్ మేనేజర్ హెచ్ఆర్ కె.శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. అలాగే సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో ఆ సంస్థ డైరెక్టర్ డి.సత్యనారాయణ, ఇతర సభ్యులతో కలిసి వ్యవస్థాపక దినోత్సవాన్ని చేపట్టారు. ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీ, ఆంధ్రా యూనివర్శిటీ, సాఫ్టెక్ సొల్యూషన్స్, గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలోనూ ఈ దినోత్సవాన్ని జరిపారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో విశాఖపట్నం చాప్టర్ సభ్యులంతా వ్యవస్థాపక దినోత్సవాన్ని మరింత వేడుకగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈఊఎస్ఈఐ ఫార్మాస్యూటికల్స్ ఐటీ హెడ్ జోసెఫ్ కిరణ్ కుమార్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ కె.వి.రమణ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విభాగాధిపతి మధు కుమార్‌లను తమ తమ సంస్థల్లో ఐఎస్‌టీడీ విద్యార్థి చాప్టర్‌లను ప్రారంభించినందుకు ఈ సందర్భంగా సత్కరించారు. విశాఖపట్నం చాప్టర్ నుండి ఈ-జర్నల్ ప్రగ్యా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థలోని పలువురు సభ్యులు మాట్లాడుతూ విశాఖపట్నం చాప్టర్‌లో వివిధ పరిశ్రమలు, విద్యాసంస్థల నుండి 600 మందికి పైగా సభ్యులు ఐఎస్‌టీడీలో ఉన్నారన్నారు. హెచ్‌ఆర్ రంగంలోని ప్రముఖుల భాగస్వామ్యం ఉందన్నారు. భారత కేంద్ర ప్రభుత్వంచే ఆమోదించబడిన ఈ జాతీయ స్థాయి ప్రొఫెషనల్ బాడీ డిప్లొమా కోర్సులను నిర్వహించడం, హెచ్‌ఆర్ సోదరభావం కోసం ఈవెంట్‌లు, కార్యకలాపాలను నిర్వహించడంలో విజయవంతమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌టీడీ జాతీయ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్.సాంబ శివరావు, చాప్టర్ ఛైర్మన్ డాక్టర్ ఓఆర్ఎం రావు, గౌరవ కార్యదర్శి డాక్టర్ హేమ యడవల్లి, ఇతర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, విద్యార్థి విభాగం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు వైద్య సేవలు పూర్తి స్థాయిలో అందించాలి



**పార్వతీపురం/సీతానగరం, (విశాఖ సమాచారమ్):** గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి పూర్తి స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు అన్నారు. ఈ మేరకు ఆయన గుచ్చిమిలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో కార్యక్రమానికి ముందురోజునే ప్రణాళిక వేసుకొని ప్రజలందరికీ తెలియజేయాలని, అదేవిధంగా గ్రామంలో దీర్ఘ కాలిక రోగులు, గర్భిణీలు, బాలింతలు, ఐదు సంవత్సరాలలోపు పిల్లలు, ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన రోగులు, కదలలేని స్థితిలో ఉన్న రోగులు, సాధారణ అనారోగ్య లక్షణాలు గలవారు ఇలా ఎంతమంది ఉన్నారనే నివేదికలను సిద్ధం చేసుకోవాలని తద్వారా పూర్తి స్థాయిలో వైద్య సేవలను అందించవచ్చని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. క్రమేణా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం మరింత పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాదికారిణి ఉషారాణి, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది దుర్గాప్రసాద్, ప్రసాద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు బి.కాంతారావు అన్నారు. జిల్లా పర్యటనకు మంగళ వారం విచ్చేసిన సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆహార కమీషన్ ను ప్రత్యేక ధ్యేయంతో నియమించిందన్నారు. ఆహార చట్టంలోని ప్రతి అంశం విధిగా అమలు జరగాలని అన్నారు. ప్రభుత్వం విద్యపై అమితమైన ప్రేమ కలిగివుందన్నారు. మధ్యాహ్న భోజనం, అంగన్వాడీలలో అందిస్తున్న పౌష్ఠిక ఆహారం, వసతి గృహాల్లో ఆహార పదార్థాలు సక్రమంగా అమలు జరగాలని తద్వారా రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, బాధ్యత వహించాలని ఆయన సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో రాగి జావను కూడా చేర్చి విద్యార్థులకు మరింత పౌష్ఠిక ఆహారం అందాలని ప్రభుత్వం ఆలోచించిందని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో లోపాలు సరిచేసి మంచి ఆహారం అందించుటకు శ్రద్ధ వహించాలని ఆయన స్పష్టం చేశారు.

ఎస్.సి, ఎస్.టి వసతి గృహాల్లో ఆహారం అందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. మెనూ విధిగా అమలు చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి విద్యా రంగం అంటే అమితమైన ప్రేమ ఉందన్నారు. పేద వర్గాల పిల్లలు విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా దీవెన వంటి బృహత్తర పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. పథకాల అమలు క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు జరగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కేతీరెడ్డి విజయ గౌరీ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి బి.సూర్యనారాయణ, ఇన్ ఛార్జ్ జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి పి. శశిధర కుమార్, జీసిసి డివిజనల్ మేనేజర్ వి.మహేంద్ర కుమార్, విద్యా శాఖ సహాయ సంచాలకులు ఎం.ఇ.రమా జ్యోతి, సీతానగరం మండల విద్యాధికారి సూర్య దేముడు, ఆహార భద్రత అధికారి పోడూరి వెంకట రమణ, కొమరాడ సి డి పి ఒ జీ.సుగుణ కుమారి, భద్రగిరి సిడిపిఒ సి.హెచ్. సుశీల, పార్వతీపురం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాస రావుతదితరులు పాల్గొన్నారు.

# మిషన్ వాత్సల్య పథకం దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచాలి

**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం తల్లి ,దండ్రులు లేని అనాధ పిల్లలకు, తల్లి దండ్రులు విడిగా ఉంటున్న వంటరి మహిళల పిల్లలకు నెలకు 4 వేలు రూపాయలు ఇచ్చే మిషన్ వాత్సల్య పింఛను పథకం కు దరఖాస్తు ఈనెల 15 వ తేదీ వరకు ఇచ్చారు, దీని గడువు పెంచాలని కోరుతున్నాం,ఈ పథకం దరఖాస్తు చేసుకోవడానికి అర్హత కలిగిన వారు కి దరఖాస్తు తో జత చేయాల్సిన ధృవీకరణ లు అందుబాటులో లేకపోవడం,కులం, రాబడి ధృవపత్రాలు జారీచేసే అధికారులు వరుస సెలవులు వలన అందుబాటులో లేకపోవడం, బ్యాంకు ఎకౌంటు లు కూడా లేకపోవడం అర్హత కలిగిన లబ్దిదారులు సమయం మించు పోతుందని తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు,కావున సంబంధిత అధికారులు మానవత్వం తో స్పందించి వెంటనే ధృవపత్రాలు జారీచేయాలని, ప్రభుత్వం స్పందించి దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచాలని అర్హత కలిగినవారందరికీ ఈ పథకాన్ని అమలు చేయాలని కోరుతున్నాము అని m.అప్పలరాజు ఒక ప్రకటన లో తెలిపారు.



# కొలెస్ట్రాల్ కరగాలంటే...



ప్రస్తుతం చాలా మంది అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్‌లో మంచి, చెడు రెండు రకాలు ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్.. రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే.. గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడే ముప్పు ఎక్కువవుతుంది. ఇవి రక్తనాళాల గోడలను దెబ్బతీసి పూడికలు ఏర్పడేలా చేస్తాయి. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే.. గుండెపోటు, గుండె సమస్యలు, స్ట్రోక్, హైపర్‌టెన్షన్ వెంటి సమస్యల ముప్పు పెరుగుతుంది. వీటిని దృష్టిలో ఉంచుకుని.. కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవడం చాలా ముఖ్యం. శారీరకంగా యాక్టివ్‌గా ఉండటం, క్రమం తప్పకుండా వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. తక్కువ కొవ్వు, తక్కువ కేలరీలు, అధిక ఫైబర్, నీరు అధికంగా ఉండే ఆహార పదార్థాలు మీ డైట్‌లో చేర్చుకుంటే.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించవచ్చు. పైన పేర్కొన్న లక్షణాలు సిట్రస్ పండ్లలో పుష్కలంగా ఉంటాయి.

రక్తంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించడానికి సిట్రస్ పండ్లు తీసుకోవడం ఉత్తమ మార్గమని నిపుణులు అంటున్నారు. సిట్రస్ పండ్లలో ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, పెక్టిన్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి అధిక కొలెస్ట్రాల్ సమస్యను పరిష్కరించడానికి సహాయపడతాయి.

**పియర్..** కొలెస్ట్రాల్‌ను తగ్గించే.. బెస్ట్ ఫ్రూట్స్‌లో పియర్ ఒకటి. పియర్‌లో కరిగే ఫైబర్, కరగని ఫైబర్ అధికంగా ఉంటాయి. పియర్‌లో లిగ్నిన్ మెండుగా ఉంటుంది, ఇది కరగని ఫైబర్. లిగ్నిన్ శరీరం నుంచి కొలెస్ట్రాల్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది. లిగ్నన్స్ కొలెస్ట్రాల్‌ను రక్తప్రవాహంలోకి శోషించకముందే ప్రేగులలో బంధిస్తుంది. లిగ్నాన్ పేగు గోడ గుండా వెళ్లదు.. అది మలంలోకి వెళు తుంది. దానితో కొలెస్ట్రాల్ తీసుకువెళ్తుంది. పియర్‌లో పెక్టిన్ మెండుగా ఉంటుంది. ఇది పేగులను బలోపేతం చేస్తుంది, పేగు కదలికలను మెరుగుపరుస్తుంది.

**యాపిల్..** రోజుకు రెండు యాపిల్స్ తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఆపిల్‌లో ఫైబర్, పాలీఫెనాల్స్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఇవన్నీ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఫైబర్ మన శరీరంలోకి చేరి ఫ్యాటీ యాసిడ్స్ ఉత్పత్తి చేస్తుంది. ఇది లివర్‌లో కొలెస్ట్రాల్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. యాపిల్ పెక్టిన్, యాంటీఆక్సిడెంట్ల గొప్ప మూలం. రోజూ యాపిల్ తింటే.. క్యాన్సర్, డయాబెటిస్, గుండె సమస్యలు వంటి దీర్ఘకాలిక సమస్యల ముప్పును కూడా తగ్గిస్తుంది.

**బెర్రీస్..** బెర్రీస్‌లో ఫైటోన్యూట్రియెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ముఖ్యంగా బయోయాక్టివ్ కెమికల్స్ పుష్కలంగా ఉన్నందున.. ఈ పండ్లు తింటే గుండె జబ్బులు, ఇతర దీర్ఘకాలిక సమస్యల ముప్పును తగ్గిస్తాయి. బెర్రీస్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్, న్ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడేవారు.. తరచుగా బెర్రీస్ తీసుకుంటే మంచిది.

ప్రతిరోజూ స్ట్రాబెర్రీలను తినడం వల్ల మొత్తం కొలెస్ట్రాల్‌ను 4 నుంచి 10% మధ్య తగ్గించవచ్చు. ఇది మాత్రమే కాదు, కొన్ని అధ్యయనాలు LDL కొలెస్ట్రాల్‌ను 13% వరకు తగ్గించగలవని స్పష్టం చేశాయి.

**ద్రాక్ష..** ద్రాక్షలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది అధిక కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో తోడ్పడుతుంది. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారిపై జరిపిన ఒక అధ్యయనంలో ఎనిమిది వారాలపాటు ప్రతిరోజూ మూడు కప్పుల ఎర్ర ద్రాక్షను తిన్నవారిలో.. మొత్తం కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్ తగ్గిందని గుర్తించారు.

# 30ఏళ్ళు దాటాయా?



ప్రపంచంలో ఏదీ వృద్ధాప్యాన్ని నిరోధించలేదు. 30 సంవత్సరాల వయసు నిండిన తర్వాత నిదానంగా శరీరంలో మార్పులు చోటు చేసుకుంటూ ఉంటాయి. అప్పటివరకు యవ్వనంగా కనిపించిన వారు, కొద్దికొద్దిగా మార్పు చెందుతూ వస్తారు. 30 ఏళ్ల తర్వాత శరీరం కూడా బలహీన పడుతుంది. మధ్యస్థ వయస్సుతో వృద్ధాప్యం దిశగా వడివడిగా అడుగులు పడుతూ ఉంటాయి.

30 ఏళ్ల తర్వాత ఫుడ్ విషయంలో జాగ్రత్త: అయితే 30 ఏళ్ల తర్వాత కూడా ఫిట్ గా ఉండాలి అనుకుంటే మంచి ఆహారపు అలవాట్లను నేర్చుకోవాలి. ప్రతిరోజు వ్యాయామం, మంచి ఆహారం, ఒత్తిడి లేని జీవితం, కంటి నిండా నిద్ర వృద్ధాప్యాన్ని నియంత్రించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి.

30 ఏళ్ళ వయసు తరువాత మీరు ఏమి తింటారు? ఏం తాగుతారు అనేది ఆ తర్వాత పది పదిహేను సంవత్సరాలు మీ జీవితం ఆరోగ్యపరంగా ఎలా ఉండబోతుందో ఇట్టే తెలియజేస్తుంది. అందుకే 30 సంవత్సరాల తర్వాత ముఖ్యంగా ఆహారం విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలి.

ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారం: 30 సంవత్సరాలు దాటిన తర్వాత ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినాలి. ఫైబర్ ఎక్కువగా తినడం వల్ల గుండెజబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్స్, టైప్ 2 డయాబెటిస్, మరియు క్యాన్సర్ వంటి ప్రమాదం తగ్గుతుంది.

మీ శరీరానికి ప్రతిరోజు 31 గ్రాముల ఫైబర్ అవసరం అన్న విషయాన్ని గుర్తించి తదనుగుణంగా ఆహారంలో ఫైబర్ ఉండేలా చూసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చిక్కుళు ్ళ అధికంగా ఉండే ఆహార పదార్థాలు. వీటిని తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి.

ఒమేగా త్రీ ఉన్న ఆహారం: ఇక అంతే కాదు ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ ఉండే ఆహారాన్ని కూడా తీసుకోవడం మంచిది. ఒమేగా త్రీ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇది మెదడు పనితీరును మెరుగుపరచడంలో, వాపును తగ్గించడంలో, వృద్ధాప్యాన్ని దూరం చేయడంలో ఎంతగానో పనిచేస్తుంది. సాల్మన్ లేదా సార్డినెస్ చేపలతోపాటు ఆహారంలో వాల్ నట్స్, చియా సీడ్స్ మరియు అవిస గింజలను చేర్చుకుంటే మంచిదని సూచించబడింది.

క్యాల్షియం సమృద్ధిగా ఆహారం: ఇక 30 సంవత్సరాల వయసు తర్వాత ఎముకలు బలహీన పడతాయి. కాబట్టి కాల్షియం పట్ల శ్రద్ధ వహించడం చాలా అవసరం. పెరుగు, బ్రోకలీ, బచ్చలి కూర, చీజ్ మరియు తృణధాన్యాలలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇక అంతే కాదు ఆకుకూరలు మొక్కల ఆధారిత ఆహారంపై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలి.

ప్రోటీన్ ఆహారం: ఆహారంలో ప్రోటీన్ ను భాగం చేసుకోవాలి . కండరాల పెరుగుదలకు మరియు బలహీనమైన శరీరాన్ని బలోపేతం చేయడానికి ప్రోటీన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. 30 ఏళ్లు పైబడిన వారికి ప్రోటీన్ అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి పురుషులు రోజుకు కనీసం 55 గ్రాములు, స్త్రీలు రోజుకు 45 గ్రాముల ప్రోటీన్ తీసు కోవాలి. గుడ్లు, చికెన్, పాల ఉత్పత్తులు, పప్పులు, చిక్కుళ్ళు మొదలైన మొక్కల ఆధారిత ఆహారాలలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి.

# ఈ ఎండాకాలంలో నోరు పొడిబారుతోందా?



తరచుగా దాహం వేస్తోందా? 2-3 గ్లాసుల నీరు తాగిన తర్వాత కూడా నోరు పొడిబారినట్లు అనిపిస్తుందా? నోట్లో లాలాజలాన్ని ఉత్పత్తి చేసే గ్రంథులు సరిగ్గా పని చేయకపోవడం వల్ల నోరు పొడిబారుతుంది. దీనినే జిరోస్టోమియా అంటారు. ఇది చాలా మందికి ఎదురయ్యే సమస్యే. ఈ సమస్య ఉన్న వ్యక్తులు ఆహారం మింగడంలో కూడా ఇబ్బంది పడతారు. పెదాలు పగిలిపోతాయి. అలాగే నోటి దుర్వాసన వేధిస్తుంది.

వేసవికాలంలో నోరు పొడిబారడం సర్వసాధారణం. వేసవిలో శరీరం సాధారణంగానే తక్కువ లాలాజలం ఉత్పత్తి చేస్తుంది. అధిక ఉష్ణోగ్రతలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. మీరు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటుంటే..

**నోరు పొడిబారడం లక్షణాలు:** నోటిలో జిగట, పొడిబారడం, మాట్లాడటం, మింగడం కష్టంగా మారుతుంది, నోరు లేదా నాలుకలో మంట, జలదరింపు అనుభూతి, పొడి పెదాలు, పెదాలు పగలడం, దాహం పెరగడం, నోటి దుర్వాసన, గొంతులో మంట, రుచి లేదా వాసనలో మార్పులు.

**వేసవికాలంలో నోరు పొడిబారడానికి కారణాలు:** డీహైడ్రేషన్: వేడి వాతావరణంలో, శరీరం చెమట ద్వారా నీటిని కోల్పోతుంది. ఇది డీహైడ్రేషన్ కు దారితీస్తుంది. లాలాజల ఉత్పత్తిని తగ్గిస్తుంది.

**ఎయిర్ కండిషనింగ్:** ఇంట్లో, ఆఫీసుల్లో ఏసీ వాడకం వల్ల గాలి పొడిగా మారుతుంది. దీని వల్ల కూడా నోరు పొడిబారుతుంది.

**అవుట్‌డోర్ యాక్టివిటీస్:** స్పోర్ట్స్ లేదా ఎక్సర్‌సైజ్ వంటి అవుట్‌డోర్ యాక్టివిటీస్‌లో పాల్గొనడం వల్ల నోటి ద్వారా ఊపిరి పీల్చుకోవచ్చు. దీని వల్ల నోరు పొడిబారుతుంది.

**కొన్ని రకాల మందులు:** యాంటిహిస్టామైన్‌లు, డైయూరిటిక్‌లు, యాంటిడిప్రెసెంట్స్ వంటి కొన్ని మందుల వల్ల నోరు పొడిగా మారవచ్చు.

**ధూమపానం:** స్మోకింగ్ వల్ల కూడా నోరు పొడిబారుతుంది.

**చక్కెర పానీయాలు, కెఫిన్:** వేసవికాలంలో జ్యూసులు, కూల్ డ్రింక్స్, కాఫీలు, టీల వల్ల కూడా నోరు పొడిబారుతుంది.

**నోరు పొడిబారడానికి నివారణ చిట్కాలు: పుష్కలంగా నీరు తాగాలి:** రోజంతా పుష్కలంగా నీరు తాగడం ద్వారా హైడ్రేటెడ్ గా ఉండవచ్చు. దీని వల్ల నోరు పొడిబారకుండా చూసుకోవచ్చు.

**చక్కెర లేని గమ్ నమలాలి:** చూయింగ్ గమ్ నమలడం ద్వారా నోట్లో లాలాజలం ఉత్పత్తి అవుతుంది. దీని వల్ల నోరు పొడిబారకుండా చూసుకోవచ్చు.

**హ్యూమిడిఫైయర్‌ని ఉపయోగించాలి:** రాత్రిపూట హ్యూమిడిఫైయర్ ను ఉపయోగించడం వల్ల గాలికి తేమ జోడించవచ్చు. తేమ గాలి వల్ల నోరు పొడిబారకుండా ఉంటుంది.

**కెఫిన్, పొగాకు, ఆల్కహాల్‌కు దూరం ఉండాలి:** కెఫిన్, పొగాకు, ఆల్కహాల్ వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. దీని వల్ల నోరు పొడిబారుతుంది. వేసవికాలంలో వీటికి దూరంగా ఉండటం మంచిది.

**నోటి పరిశుభ్రత పాటించాలి:** క్రమం తప్పకుండా బ్రష్ చేసుకోవాలి. ఫ్లాసింగ్ చేయడం వల్ల బ్యాక్టీరియా తొలగిపోతుంది. దీని వల్ల నోరు పొడిబారకుండా కాపాడుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

# పచ్చి లేదా సగం ఉడికిన గుడ్లు పొరపాటున కూడా తినకూడదు

పోషకాలు అధికంగా ఉండే ఆహారం కోసం, మనం రోజూ గుడ్లను మన ఆహారంలో చేర్చుకోవాలి. అయితే చాలా సార్లు మనం పచ్చి గుడ్డు తినాలా లేక ఉడకబెట్టాలా లేదా వేయించాలా అనే ఆలోచనలో పడతాము. ఎందుకంటే చాలా రకాలుగా గుడ్లు తినే ట్రెండ్ ఉంది. ఈ మార్గం ద్వారా, గుడ్డులో అనేక రకాల పోషకాలు ఉన్నాయి, ఇవి ఉడికించి మరియు పచ్చిగా ఉండే ప్రక్రియ రెండింటిలోనూ ఒకే విధంగా పోషకాలు ఉంటాయి.

ఆహార ఎంపికగా, ఉడికించిన గుడ్లు తినే ధోరణి గరిష్ఠంగా ఉంటుంది. ఉడికించిన గుడ్లు తినడం వల్ల దాని స్వంత ప్రయోజనాలు ఉన్నాయి. ఎందుకంటే ఉడికించిన కోడిగుడ్లను వేరే విధంగా తింటే మంచిదని ఆహార నిపుణులు, పోషకాహార నిపుణుల పరిశోధనల్లో వెల్లడైంది. ఎందుకంటే ఉడకబెట్టిన గుడ్లు తింటే అందులోని 90 శాతం ప్రొటీన్లను గ్రహించగలుగుతారు. అంతే కాకుండా జీర్ణవ్యవస్థకు కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇది సులభంగా జీర్ణమవుతుంది.

పచ్చి గుడ్డు ఎందుకు తినకూడదు? గుడ్లు పచ్చిగా తింటే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వస్తుందనే భయం ఉంటుంది. గుడ్డు పెంకుల్లో సాల్మోనెల్లా అనే బ్యాక్టీరియా ఉంటుంది, ఇది పచ్చిగా తింటే ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుంది. పచ్చి కోడిగుడ్లు తింటే కొందరికి వాంతులు, విరేచనాలు, జ్వరం వంటివి కూడా వస్తాయి. వర్షాకాలంలో పచ్చి గుడ్లను అస్సలు వాడకూడదు.



మొదటి విషయం గుడ్లలో వివిధ రకాల ప్రొటీన్లు, కాల్షియం మరియు విటమిన్లు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే గుడ్డు సరిగ్గా ఉడకకపోతే అది అనారోగ్యానికి గురి చేస్తుందని మీకు తెలుసా? ఎందుకంటే గుడ్లలో సాల్మోనెల్లా బాక్టీరియా ఉండే అవకాశం ఉంది, ఇవి ఆహారం వల్ల కలిగే అనారోగ్యానికి సాధారణ కారణాలు.

సాల్మోనెలోసిస్ అని పిలువబడే సాల్మోనెల్లా బ్యాక్టీరియాతో ఇన్ఫెక్షన్ అతిసారం, జ్వరం, వాంతులు మరియు పొత్తికడుపు తిమ్మిరికి కారణమవుతుంది. బాక్టీరియా రక్తప్రవాహంలోకి వ్యాపిస్తే, ఇది జీవితకాల సంక్రమణకు కారణమవుతుంది, అయినప్పటికీ ఇది చాలా అరుదు. చిన్నపిల్లలు (5 ఏళ్లలోపు), పెద్దలు (65 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు) మరియు బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కలిగిన వ్యక్తులు (ఆరోగ్య సమస్యలు లేదా మందుల కారణంగా) సాల్మోనెల్లా బాక్టీరియా బారిన పడే అవకాశం ఉంది మరియు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతారు.

1. పచ్చి గుడ్డులోని తెల్లసొనలో అవిడిన్ అనే ప్రొటీన్ ఉంటుంది, ఇది బయోటిన్ (బి విటమిన్)ని బంధిస్తుంది మరియు శరీరంలో దాని శోషణను నిరోధిస్తుంది. ఇది బయోటిన్ లోపం, చర్మంపై దద్దుర్లు, జుట్టు రాలడం మరియు నరాల సంబంధిత సమస్యలకు దారితీస్తుంది.
2. పచ్చి లేదా సరిగా ఉడికించని గుడ్లు తినడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ మరియు డయేరియా వంటి జీర్ణ సమస్యలు వస్తాయి.
3. గుడ్లు ఉడికించడం వల్ల వాటిలోని ప్రొటీన్ మరియు విటమిన్ బి12 వంటి కొన్ని పోషకాల జీవ లభ్యతను పెంచడం ద్వారా వాటి పోషక విలువలు పెరుగుతాయి. పచ్చి గుడ్లు తినడం వల్ల ఈ ముఖ్యమైన పోషకాల లోపం ఏర్పడుతుంది.
4. కొంతమందికి గుడ్డు ప్రొటీన్‌కి అలెర్జీ ఉంటుంది మరియు పచ్చి లేదా తక్కువ ఉడికించిన గుడ్లను తీసుకోవడం వల్ల అలెర్జీ ప్రతిచర్యకు కారణమవుతుంది. అలెర్జీ ప్రతిచర్య యొక్క లక్షణాలు దద్దుర్లు, వాపు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని కలిగి ఉండవచ్చు.

# జ్వరంతో ఉంటే రోజులో ఎన్ని పారాసిటమాల్ మాత్రలు వేసుకోవాలి



దేశవ్యాప్తంగా కరోనా కేసులు మరోసారి పెరుగుతున్నాయి. ఇది కాకుండా, మారుతున్న వాతావరణం కారణంగా జనం కూడా అనారోగ్యానికి గురవుతున్నారు. H1 N1 ప్రమాదం కూడా స్థిరంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో దగ్గు, జలుబు, జ్వరం, కీళ్ల నొప్పులు వంటి సమస్యల నుంచి బయటపడేందుకు వైద్యులను సంప్రదించకుండానే పారాసిటమాల్ తీసుకుంటున్నారు. మాత్రలు వేసుకున్నా ఫర్వాలేదు కానీ చాలాసార్లు పదే పదే పారాసిటమాల్ మాత్రలు వేసుకుంటున్నారు. అయితే ఇలా చేయడం వల్ల మీ ఆరోగ్యానికి హాని కలుగుతుందని మీరు ఎప్పుడైనా ఊహించారా..? ఒక రోజులో ఎన్ని పారాసెటమాల్ మాత్రలు తీసుకోవడం మంచిదో మీకు తెలుసా.

మీరు ఎటువంటి వైద్యుల సలహా లేకుండా పారాసెటమాల్ తీసుకుంటే.. మీరు దాని రోజులను జాగ్రత్తగా చూసుకోవాలి. వ్యాధిని బట్టి ఒక రోజులో 4 గ్రాముల వరకు పారాసెటమాల్ ఔషధాన్ని తీసుకోవచ్చని వైద్యులు తెలిపారు. ఒక టాబ్లెట్‌లో దాదాపు 650 mg ఉప్పు ఉంటుంది. ఒక రోజులో 3 మాత్రలు అంటే 2.6 mg టాబ్లెట్ తీసుకోవడం సుర క్షితం. మీరు ఒక రోజులో రెండు కంటే ఎక్కువ పారాసి టమాల్ మాత్రలు తీసు కుండి.. డాక్టర్ సలహా తీసు కోవాలని సూచిస్తున్నారు.

జ్వరం వస్తే ముందుగా డాక్టర్‌ని కలవండి.. జ్వరానికి కారణం కనుక్కొని డాక్టర్ ఏ మందు ఇస్తే వాటిని వేసుకోండి. అంతే కాకుండా జ్వరం 100 డిగ్రీల ఫారెన్‌హీట్ కంటే ఎక్కువగా ఉంటే పారాసిటమాల్ తీసుకోవడం మంచిది. అది కూడా. 6 నుంచి 8 గంటల వ్యవధిలో వేసుకోవాలి.

పారాసెటమాల్ ఎవరు తీసుకోకూడదు

ఒక వ్యక్తి కాలేయం, మూత్రపిండాలకు సంబంధించిన ఏదైనా వ్యాధితో బాధపడుతుంటే వారు పారాసెటమాల్ తీసుకోకుండా ఉండాలి.

2 నెలల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు పారాసెటమాల్ ఇవ్వకూడదు.

గర్భిణీలు లేదా చిన్న పిల్లలకు పాలిచ్చే మహిళలు కూడా పారాసెటమాల్ మాత్రలు తీసుకోకుండా ఉండాలి.

మీరు రక్తాన్ని పలచబరిచే ఔషధం తీసుకుంటే, వైద్యుని సలహా మేరకు మాత్రమే పారాసెటమాల్ తీసుకోండి.

# జ్యూస్ తీశాక నిమ్మకాయ తొక్కలు పారేయకండి



సాధారణంగా నిమ్మకాయల నుంచి జ్యూస్ తీసిన తర్వాత వాటిని విసిరిపారేస్తుంటారు. తొక్కలను తినలేం.. జంతువులు కూడా నిమ్మ తొక్కను తినడానికి ఇష్టపడవు. ఐతే ఇలా నిమ్మకాయ తొక్కను వృథాగా పారేసేబదులు వాటితో రుచికరమైన ఊరగాయ పచ్చడి పెట్టుకోవచ్చనే విషయం చాలా మందికి తెలియదు. నిమ్మ తొక్కతో చేసిన ఊరగాయ రుచికి భేషుగ్గా ఉండటమేకాకుండా.. ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. నిమ్మకాయతొక్కల ఊరగాయ ఎలా చేస్తారంటే.. ముందుగా 300 గ్రాముల నిమ్మ తొక్కలను ఒక గిన్నెలో తీసుకుని నీళ్లలో శుభ్రంగా కడుగుకోవాలి. కడిగిన తర్వాత నిమ్మ తొక్కలను 2 నిముషాల పాటు నీళ్లలో నానబెట్టాలి. తర్వాత బయటికి తీసి పొడవాటి ముక్కలుగా వీటిని తరుగుకోవాలి.

తరిగిన నిమ్మ తొక్క ముక్కల్లో అర టీస్పూన్ బ్లాక్ సాల్ట్, రుచికి తగ్గట్టుగా వైట్ సాల్ట్ వేసుకోవాలి. ఒక టేబుల్ టీస్పూన్ కారం, టీస్పూన్ మిరియాల పొడి వేసుకోవాలి. అలాగే స్పూన్ గరం మసాలా, స్పూన్ ధనియాల పొడి వేసుకుని బాగా ఇవన్నీ బాగా కలుపుకోవాలి. తర్వాత అరకప్పు నూనె పోసి మరోసారి బాగా కలపాలి. ఊరగాయ గిన్నెను ఓవెన్‌లో 10 నుంచి 15 నిముషాల పాటు ఉంచుకోవాలి. తర్వాత బయటకు తీసి, చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకుంటే సరి.. కొన్ని రోజులు నిల్వ ఉంచిన తరువాత రుచికరమైన ఊరగాయ రెడీ అవుతుంది.

# కల్పనా కుమారి నిబద్ధతగల అధికారి: కలెక్టర్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఎంతో నిబద్ధత కల అధికారి అని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అభినందించారు. ఇప్పటివరకు అనకాపల్లి జాయింట్ కలెక్టర్ గా పని చేసిన కల్పనా కుమారి బదిలీపై సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బదిలీపై వెళ్తున్నందున మంగళవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ వారు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా కొత్తగా ఏర్పడిన రోజున తనతో పాటు కల్పనా కుమారి జేసీగా వచ్చారని, అంతకుముందు కర్నూలు జిల్లా జేసీగా పనిచేస్తున్నప్పుడు తనకు పరిచయం ఉందని చెప్పారు. ఆమె కష్టతరమైన పనులను కూడా సులభంగా పరిష్కరించే వారిని , జిల్లాలో రీ సర్వే వేగంగా ఎందుకు ఆమె కృషి మూలమని చెప్పారు. మద్యపానం మాన్పించేందుకు "విముక్తి", స్వాభిమాన్ కార్యక్రమాల అమలులో ఎంతో చొరవ చూపించారన్నారు. ఆమె పని విషయంలో ఎంతో కోపంగా ఉంటారని చాలామంది చెప్పారని కానీ కోపం అనేది పరిపాలనలో భాగమని అన్నారు. కల్పనా కుమారి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో జేసీగా పనిచేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు గ్రామీణ జిల్లాలో ఎన్నో వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయని పనిలో తనకు సహాయ సహకారాలు అందించే వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అన్నిచోట్ల కొత్త విషయాలు నేర్చుకుంటున్నానని చెప్పారు.

డి ఆర్ ఓ పి వెంకటరమణ ఆర్డీవో చిన్ని కృష్ణ, ఎస్ డి సి అనిత, డ్వామ పిడి సందీప్, ఆర్ ఎస్ ఏ అధ్యక్షులు మాడుగుల తాసిల్దార్ రత్నం, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కల్పనా కుమారి చిన్న చిన్న విషయాలను కూడా సూక్ష్మ దృష్టితో పరిశీలించే వారని, పని విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడే వారు కాదని, అదేవిధంగా సిబ్బంది, ప్రజల పట్ల ఎంతో సానుభూతితో వ్యవహరించే వారిని చెప్పారు.



ఈ సమావేశంలో ఆర్డీవోలు చిన్ని కృష్ణ జయరాం ఇతర రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు సిపిఓ రామారావు, డిపిఓ శిరీష రాణి, మత్స్య శాఖ డిడి లక్ష్మణరావు డీఈవో మహాలక్ష్మమ్మ ఎస్ డి సిలు రమామణి, జ్ఞాన వేణి జిల్లాలోని అన్ని మండలాలు తాసిల్దారులు డిప్యూటీ తాసిల్దారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాకు రాక



**విజయనగరం:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం జిల్లాకు వస్తున్నారు. విద్యా శాఖ మంత్రి గురువారం సాయంత్రం 8-00 గంటలకు నగరానికి చేరుకుంటారు.

శుక్రవారం ఉదయం 10 గంటలకు నగరంలోని బాలాజీ జంక్షన్ వద్ద డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పిస్తారు. 11-00 గంటలకు గుర్ల మండలం పల్లి గండ్రేడు లో గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం 4-00 గంటలకు మెరకముడిదాం మండలం గుంటపల్లి లో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్ నెస్ కేంద్రం భవనాలను ప్రారంభిస్తారు.

# 5,738 మందికి ఈబిసి నేస్తం : కలెక్టర్



**విజయనగరం:** జిల్లాలోని 5,738 మంది ఆర్థికంగా వెనుకబడిన, అగ్రవర్ణాలకు చెందిన 45 నుంచి 60 సంవత్సరాల వయసు గల మహిళలకు, రెండో విడత ఈబిసి నేస్తం విడుదల అయ్యింది. ఈ పథకంలో భాగంగా ఒక్కొక్కరికీ రూ.15వేలు చొప్పున మొత్తం రూ.860.70 లక్షల విలువైన చెక్కును లబ్ధిదారులకు, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అందజేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది.

ప్రకాశం జిల్లా మార్కాపురంలో రెండో విడత ఈబిసి నేస్తం కార్యక్రమాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. బటన్ నొక్కి మహిళల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించిన అనంతరం, మహిళలకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చెక్కును అందజేశారు.

కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమాధికారి ఎం.యశోధనరావు, ఎపి స్టేట్ రెడ్డిక వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రౌతు భాస్కరరెడ్డి, రాష్ట్ర బిసి యాత వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గొంప అప్పలరాజు, ఎపి నాగవంశం వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అవనాపు లక్ష్మణరావు, బిసి కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామివారి సేవలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** శ్రీ వరహాల లక్ష్మీ నరసింహ స్వామి సింహాచలం వారిని దర్శించుకున్న విశాఖపట్నం పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.

వీరికి ఆలయ కార్య నిర్వహణాధికారి వి. త్రినాధరావు స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభం ఆలింగనం తదుపరి స్వామి వారి దర్శనం అనంతరం వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు వీరితో పోలీసు అధికారుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు ఆలయ ధర్మకర్త గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల దాటిన వారిలో కంటి పరీక్షలు తప్పనిసరి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** పెరుగుతున్న వయసును బట్టి కంటి సమస్యలు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఎల్.వి.ప్రసాద్ వైద్య నిపుణులు తెలిపారు. ఎక్కువగా 40 ఏళ్ల దాటిన వయసుగల వారిలో కంటి చూపు పై ప్రభావం ఉంటుందని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్యంతో పాటు కంటి సంరక్షణ పై శ్రద్ధ వహించాలని అన్నారు. తగ్గుతున్న కంటిచూపు పొడిబారిన కళ్ళు శుక్లాం, గ్లోకమా మధుమేహ, రెటనో పతి సంబంధిత మాక్యులర్ క్షీణిత వంటి కొన్ని కంటి వ్యాధులు వృద్ధాప్యంలో సర్వసాధారణం దృష్టి హాని హెచ్చు తగ్గులు కొన్ని సాధారణ లక్షణాలు మధుమేహం,అధిక రక్తపోటు కొన్ని కంటి సమస్యలు మన జీవనశైలి సంబంధిత ఇతర ఆరోగ్య సమస్యలకు స్త్రీలకు మను పాజ్ సమయంలో హార్మోనులలో మార్పులు కూడా పేరేపించవచ్చు అనేక వైద్య సాంకేతిక పురోగమనలతో చాలా కంటి సమస్యలను క్రమ బద్ధ మూల్యాంకనము సముచిత చికిత్సతో నివారించవచ్చు అందుకే ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి చర్యగా 40 ఏళ్లలో ఉన్నవారు వార్షికంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం ఎల్ వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ డాక్టర్. శివాని కొడాలి అన్నారు. మొదటగా దూరపు దృష్టి సమస్య మనలో ఏర్పడుతుందని కంటిలో లెన్స్ సమస్య, దూరపు చిత్రాల పై కేంద్రీకరించడానికి అవసరమైన విధంగా తన ఆకారాన్ని మార్చుకుంటుందని కానీ వయసుతో దగ్గరగా ఉన్న వస్తువులపై కేంద్రీకరించడానికి తక్కువ సమయము అవుతుంది. కంటి సామర్థ్యాన్ని క్రమంగా కోల్పోవడం వలన దగ్గరి వస్తువులు చూడటంలో ఇబ్బంది కలుగుతుంది. ఇలాంటి సమస్యలపై లెన్స్ తో కూడిన కళ్లద్దాలు ఉన్నాయని విశాఖపట్నం ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నందు అన్ని రకాల కంటి రుగ్మతుల చికిత్సలను సమగ్ర రోగనిద్ధారణ శాస్త్ర చికిత్స సేవలను అందజేస్తున్నదని ఆసుపత్రి వైద్య నిపుణులు పేర్కొన్నారు.

# ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఉప్పాడ/కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఉప్పాడ అమినాబాద్ వద్ద రూ. 360 కోట్లతో చేపట్టిన నూతన ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రానున్న ఎనిమిది నెలల్లో నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఉప్పాడ అమీనాబాద్ వద్ద జరుగుతున్న ఫిషింగ్ హార్బర్ పనులను జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. మత్స్య, రెవెన్యూ, మారిటైన్ బోర్డు, పోర్ట్ తదితర శాఖల అధికారులతో కలిసి పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అమీనాబాద్-అమరవల్లి గ్రామాల సరిహద్దుల వద్ద నిర్మితమవుతున్న మెరైన్ ఫిషింగ్ హార్బర్ కు సంబంధించి కోవిడ్ కారణంగా పనులు ఆలస్యమయ్యాయన్నారు.

ఇప్పటికే 50 శాతం ఫిజికల్ ప్రోగ్రెస్ పూర్తి అయ్యిందని అదేవిధంగా 40 శాతం ఫైనాన్షియల్ ప్రోగ్రెస్ ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్రేక్ వాటర్, టెట్రాపాడ్స్ తదితర పనులు వేగంగా పూర్తిచేయడం జరిగిందన్నారు. రానున్న ఎనిమిది నెలల్లో ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఆదేశించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టరు వెంట ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డివిజనల్ హెడ్ వై.చేతన్, ఏపీ మారిటైమ్ బోర్డు సూపరింటెండెంట్ ఇంజనీర్ నాగేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.సత్యనారాయణ, ఏడి కె.శ్రావణి, యు.కొత్తపల్లి తహసీల్దార్ ప్రసాద్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో వాడి ప్రేమ కథ " కుటుంబ కథా చిత్రం

## దర్శకురాలు: పుష్యమి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నూతన నటినటులతో త్వరలో షూటింగ్ ప్రారంభించబోవు సినిమా ఆటో వాడి ప్రేమ కథ అని, ఈరోజు పబ్లిక్ అనౌన్స్మెంట్ చేస్తున్నామని, ఈ చిత్రం కుటుంబంతో కలిసి చూసే విధంగా అన్ని మెలకువలు పాటిస్తున్నామని, ఈ చిత్ర దర్శకురాలు ... పుష్యమి తెలియజేశారు.

పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ. కేరళ మల్లీ వుడ్ లో స్వతహాగా ఆయా రాష్ట్ర ప్రభుత్వం .తిరువనంతపురంలో అన్ని హంగులతో.. చిత్రాంజలి పేరుతో ఓ స్టూడియోను నిర్మించి, ఔత్సాహిక దర్శకులను నిర్మాతలను వారిని ఆదరించి ప్రోత్సాహపరిచి,, చిత్ర నిర్మాణ ఖర్చులు ప్రభుత్వ భరించి, నిర్మితమైన ఆ చిత్రాలను,, ఏర్పాటు చేసి థియేటర్లో విడుదల చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయా థియేటర్స్ లో విడుదల చేసి. చాలా సినిమాల నిర్మించిందని, చిత్రాంజలి పేరుతో చేపట్టే ఈ బృహత్తర కార్యక్రమం, ఎందరికో ఆదర్శవంతమైందని, సినిమాల నిర్మాణానికి ఎంతో పాటు పడుతుందని, అలాంటి కృషి అభివృద్ధి ఆంధ్రప్రదేశ్లో కూడా జరగాలని. సభాగముఖుంగా కోరుకుందామే.... ఈ చిత్రం ద్వారా తనకు అవకాశం కల్పించిన, నిర్మాత, తెలంగాణ మహబూబ్నగర్ డిప్యూటీ కలెక్టర్,, శివ నాగేశ్వరరావు గారికి , కృతజ్ఞతలు తెలియజేశారు,, ఎస్ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ సినిమాకి కావలసిన అన్ని వరులను ఆంధ్రప్రదేశ్లో ఉన్నాయని తెలియజేశారు. వైజాగ్ ఫిలిం సొసైటీ కార్యదర్శి, నరవ ప్రకాష్ రావు మాట్లాడుతూ. మాట్లాడుతూ. ప్రపంచ భాషా చిత్రాలు తాము ప్రదర్శించామని తెలియజేశారు. సీనియర్ సినీ నటుడు బాబు దేవు, మాట్లాడుతూ ఎన్నో చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్గా, పనిచేసిన పుష్యమి.. సినీ పరిశ్రమకు సుపరిచితురాలని, చిత్రాంజలి లాంటి స్టూడియోలు ఆంధ్రప్రదేశ్లో రావాలని, ఈ చిత్రం విజయవంతమై అఖండ ప్రేక్షక ఆదరణ పొందాలని, పుష్యమికి మంచి పేరు ప్రఖ్యాతలు రావాలని కళాభినందనలు అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా చైర్మన్ సన్ మూర్తి.. హాస్యనటులైన దామోదర్, సీనియర్ సినీ నటుడు సన్యాసిరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488